శ్రీ

పాంచాలీపరిణయము.

ఇది

రాజవాహనవిజయమునురచియించి

"గీ, అల్లసానివాని యల్లికబిగిసొంపు
ముక్కుతిమ్మనార్యు ముద్దుఁబలుకుఁ
బాండురంగసుకవి పద్యంబుహాదువును
గాకమానిరాయ నీకె కలదు."

అని ప్రఖ్యాతి గాంచిన

కాకమాని-మూర్తికవిచేత

రచియింపఁబడినది.

రాజమహేంద్రవరము :
శ్రీ వివేకవర్ధనీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.

1894

చీనీ వెల 6 అణాలు.

నాంపల్లి దేవాలయము యను పేర్లను గల

మహా నాటక [illegible] దేవయు [illegible] కై

మ శ్రీ కృష్ణదేవరాయలు [illegible] ఆంధ్ర

నాటకశాల ప్రముఖమున ద్వారా ప్రదర్శితముగా

చెన్నై — 30-10-1961.

వెల రూ. 0-75-0

పాంచాలీపరిణయము.

ప్రథమాశ్వాసము.

॥ శ్రీరంగేశుఁడు చంద్రపుష్కరిణికా భృంగీత సంగీత భం
గీరమ్యశ్రుతికాత్మ నాభి భవభూగీతాశ్రయోత్కృష్టుఁడ
ర్ణోరాశిప్రతిమాన సహ్యగిరి సానుక్రోడ దృక్కర్ణ శ
య్యారంగ న్మకుటోపధానిత భుజాందర్పించు మాకిష్టముల్.

॥ తన కోదండము గ్రుంగఁజేసెఁగా తనదొరన్ ధట్టించికట్టించెఁగా
తనచేతన్ పరమందు వానిశిరముల్ దండించెఁగా యిష్టహీ
తనయేశుండన కారణోత్తము గుణస్తోత్రంబు గావింప భ
ర్గుని నిర్మత్సరు భక్తవత్సలుని చేర్కొఁజెల్లుఁగా యేరికిన్.

॥ బంగరుబొజ్జ పల్కుబడిపైదలి పచ్చనిమేను తమ్మిపూ
సింగపుఁబీఁట తెల్లగరి చిన్నిపటాణి కడానివన్నె ముం
గొంగుల తండ్రి పాటచెలుకుం దొలుకానుపు చాలుమోము లె
క్కుంగల వేల్పుమూకఁ దనకుంగల యేండ్లోదవించుఁ గావుతన్.

॥ ఒండురదంబు పోవిటిచి యుక్కునఁ జక్కని మొక్కలీఁడనన్
రెండవకొమ్ము తొండమున నేర్పునమాటి మతంగశృంగ వే
దండములన్ గ్రహించి తనదాసుల కీఁబరికించి హాస్తివ
క్త్రుండయి మాయబోయవారకుం గొడుకై తగువేల్పుఁ గొల్చెదన్.

॥ కాయలా యాచన్నదోయి జోడనిపాదములపై చెనా వీణ చెలియనిల్ప
నిరుగరంబుల మ్రొక్కి యెత్తిమీటినమీఁదఁ జేవ్రేయసన్నుతుల్ చేసెననఁగ
వల్లకిపల్కుల్లసిల్ల నిర్వ్వరమొక్కఁడైయున్న జోడెవ్వరన్న జాడ
తాగాత్రలాలనా భోగంబుగావింపఁ దానమానంబుల తేనెగురియ
డాలునకు డాలుచెల్లుగాఁ జాలుకంపితమునఁ గంపితమయ్యె విధాతృశిరము
రాగమున రాగమబ్బెఁగా స్రష్టకనఁగ। వీణవాయించు కల్యాణి వాణిఁగొల్తు.

మాసఖులు వ్యాసనాకుజ। భాసశ్రీహర్ష బాణ భారవికాళి
దాస భవభూతిమాఘ మహాసంస్కృతకవి కవిత్రయాంధ్రకవుల్.

। ప్రబలమతిన్ నుతింతుఁ బ్రతిభాకృతిభాషిత భారతీశులన్
గబళిత సర్వదర్శనులఁ గావ్యచమత్కృతి కాళిదాసులన్

నిబిడతపోవిలాసులఁ దృణీకృతపాపులఁ గాకమాని రా
మబుధవిభున్ బ్రబోధసుధి మత్ప్రపితామహులన్ బితామహున్.

క॥ కుకవి జనకవితసకలము। సుకరంబన చుండు బుధుల శోధింపమిచే
ముకురము గన్నప్పుడెకదా। మొకమునకు రూపము సురూపము నెన్నంగన్.

వ॥ అని యిష్టదేవతా వందనంబును శిష్టకవి నమస్కృతియు దుష్టకవి నిరాకరణము
గావించి పాంచాలీపరిణయ ప్రబంధ నిబంధనంబునకు సమకట్టియున్న సమయం
బున.

చ॥ తలగడగా నమర్చుకొని దక్షిణపాణిని జానువంటఁగా
నలవడఁజాపుకొన్న వెఱహస్తముచే నితఁడింత నాఁడె నన్
బలువిడిఁ బాడసేర్చెనని పాదములొత్తు రమాత్మమల్ వినన్
దలకడఁబాటమెచ్చుచును నారదుఁడెల్పెడు వేల్పుపోల్పుగన్.

మ॥ కలలోనంగరుణించి నన్నుఁబలికెం గప్రేత్ము కోదండ హ
స్తలతాకృష్ట ధనుఃప్రకాండ విగళద్ధారాళ సారామ్యతో
జ్జ్వలమాధుర్య నిదానచూడ్కుడుత నాంచారూ రదాచ్ఛాదనాం
చలవిచ్ఛేదన సాధుసీధు సముదంచద్దంత వాగ్వైఖరిన్.

క॥ పాంచాలీపరిణయకవి। పంచాస్య భవత్ప్రబంధపదసంబంధ
ప్రాంచనము సుహృత్కవి రాట్కాంచనము సహృద్వరేభ కాంచనవాసుకి

గీ॥ అల్లసానివాని యల్లికబిగిసొంపు। ముక్కుతిమ్మనార్యు ముద్దుఁబలుకుఁ
బాండురంగసుకవి పద్యంబుహరువును। గాకమానిరాయ నీకెకలవు.

క॥ అంచితమతి కృతిపీఠాన। రించినకృతి ద్రౌపదీపరిణయము మాక
ర్పించుము తెనుంగుఁగవిత పొరించువిభువిఁ గాకమాని శ్రీమూర్తికవీ.

శా॥ ఆసేనన్ మేల్కాంచి విరించన జనకఘనాత్త కనక సంపాతవిలో
చన శంపాసంపాత। స్వనుకంపా కంపితాత్మ సంతాపుఁడనై.

ఉ॥ దొంగిలి యర్ధరాత్రమున దొండరడిప్పొడియాళువారకై
బంగరుగిన్నెఁదెచ్చిన కృపానిధి యంత్యజు దాసరిన్ స్వకీ
యాంగముఁ జేర్చు రంగపతి యంగజుతండ్రి మదీయకావ్య సా
రంగవిలోచనామణికిఁ బ్రాణవిభుండఁట భాగ్యమెట్టిదో.

క॥ అర్కకులఖ్యాతి నవరస। గర్భిత సందర్భలహరిఁ గరఁగని భూభృ
న్నిర్భాగ్యుల కెత్తురె వైదర్భి నిర్బీకపంక దర్పితకవితల్.

వ॥ అని యుద్యోగించు యద్దేవతాపురందరునకుఁ గాపురంబై ధరాపురంధ్రికి నూ

ప్రథమాశ్వాసము.

శ్రీ [illegible] సహస్రగోపురంబునకుం గోపురమై యపరిమిత ఘనపురంబైన శ్రీరంగ [illegible] క్షేత్రంబునందు [illegible]

[illegible] దేవస్థానాగ్రహారం బుభయ సహ్యాద్రిజా [illegible] [illegible] క్తి [illegible] మునిరాహ [illegible] మోక్ష [illegible]

[illegible] ధిత సప్తసాల [illegible] చంద్ర [illegible] జన్మ [illegible]

[illegible] రాశి కాశీవసత్యభాగ్య [illegible]

[illegible] సోత్కంఠ [illegible] తంతకలకంఠ [illegible] కంఠ [illegible]

ము త్తవ్వు బిడారుముంగిటి మొదటి వేల్పు। గొంగ దార [illegible] ఘటులకు [illegible] ముగుడు.

లయగ్రాహి.

[illegible] ము త్రివేదికి మృదంగము కళానటికి సింగము [illegible] [illegible] శృంగము శుభాద్రికిం దరంగము యశోబ్ధికిం బతంగము [illegible] [illegible] ంగము సుఖో [illegible] తికిభృంగము వనావనికిభంగము రిపుద్విపతురంగముల [illegible] రంగము విభూతికిమతంగము గజాళికిశతాంగము మురారికిసరంగము దలంపఁగ.

కII [illegible] కవేరజ [illegible] సిరంగసేవ చేసి యా
[illegible] విధుప్రపూరిణీజలమాని మానితో
త్తుంగ తరూత్తమోపవనిమాటి సిరంగములోన నున్నవాఁ
డుంగను నాయుటంకు టకటాంకుపురంబులు కాపురంబులకా.

కII ఆరంగమునకు నధిపతి। సారంగము రంగశాయి సారంగముడు
శ్రీరంగన్నిటలాంగుఁడు। దోరంగద రఘుణరఘుణ [illegible] కృతుల సిరులొసఁగున్.

సీII శేషాచలాధీశ భీషణనిశ్వాస మాతరిశ్వగ్లాని మాన్పకొనఁగ
నాహోబలాహార్య కాహో [illegible] స్తంభ సంభవోద్గత శిఖాగ్రమము [illegible]
సింహాద్రి దైతేయ సంహారసమయోద్ధ దృష్టి దంష్ట్రా [illegible] ల సృష్టి [illegible]
మా శ్రీశైలాద్రి ప్రశస్తమహామహాంతాశ జాతాపఘన ఘనస్వామ్య [illegible]
నుభయసహ్యాద్భవా మధ్యమోర్విచేరి। గావ్వవలిది [illegible] సైపప్పై [illegible]
పవ్వళించిన శ్రీరంగభర్తకర్త। చల్లఁగాఁ జూడఁ జెల్లదె యెల్ల [illegible].

సీII అప్పుదిద్దివాని యటులు వేసినదాఁక బొమ్మలాటలుగన్న భో [illegible]
మధుమాసగమన తామ్యన్నానసునిసూడి [illegible] వాసిగా నాఁ [illegible]
స్వసమాసుహృద్విశాశ్రోత్ర విధమునఁ [illegible]
విహారకాలకృతశిరో భృంగసంగతుభంగి బహు [illegible]

సుభాయుసహ్యాస్కృహామధ్యమొదవెవంచు! నిహరవాసమదాశేజాంక్ షెనత్రయ!
పూర్ణకరుణామృతము చల్లు భోగభోగి శాయిపాత్రి తు శ్రీరంగనగరాధి తు.

మ॥ కటిచక్రంబు గళంబు కంబువు ధనుః కాండంబు భ్రూవల్లికా
ఘటితరోమాళి తలంబు ఖడ్గము భుజాద్వంద్వంబు దండంబు తె
ప్పటికిన్ బ్రోవఁగ పంచబృందముల నేర్పాటొప్పఁగాఁ జేయుమం
గటి రంగన్నిధి రంగభర్త నితరుల్ కీర్తింపఁగా నేర్తురే.

ఉ॥ ఎన్నఁడు సహ్యభూభవన మించుక గాంచుట తానమాడుటెం
కెన్నఁడు సప్తసాలగమనేప్సితమెన్నఁడు గారుడధ్వజ
ప్రోన్నతిఁ జూచి యడ్డపడఁ బోవుట యెన్నఁడు పన్నగేంద్ర శా
యి న్నినువేఁడు టెన్నఁడొకొ యిందిరమందిరు రంగమందిరున్.

ఉ॥ ఉండిన శేషశైలమున నుండుట చక్కన కాకయున్న వే
దండ నగప్రకాండపతి దండనయుండుట లెస్స యట్లుగా
కుండినఁ గుండలీంద్ర శయనోపరిశాయి నినున్ భజించి నీ
యండన యుండుటల్ సుఖములండ్రు రమావిభు రంగవల్లభున్.

సీ॥ రావణకుంభకర్ణ ద్విపేంద్రములకు సింగంపువేయి మారంగశాయి
లెంకలపంకాంధ ముంకింపఁదగు పొంకపుం గన్నుదోయి మారంగశాయి
కన్నబిడ్డల తేవఁ గాంచిశీకులఁ బ్రోవ బంగారుతాయి మారంగశాయి
పడవడిపిల్ల గీర్లడియనికిడ నాథునింగూడు రేయి మారంగశాయి
నింగితజ్ఞులహాయి మారంగశాయి। మంగయబలూఁత చేయి మారంగశాయి
యంగదభృతానుయాయి మారంగశాయి। భృంగసంకాశకాయి మారంగశాయి

సీ॥ పాఁపపూపాన్పుపైఁ బవళింతగన్నవాఁ డడియని ప్రోల్మొగంబైనవాఁడు
తలగడసొంపుగా వలచేయిడినవాఁడు తొడఁజాచు నెడమకేల్కడిమివాఁడు
పుడమిలచ్చియు నొత్తు నడుగుఁదమ్ములవాఁడు పడమటితలయుఁపైఁ బరగువాఁడు
చేజేతపసిపాట చెవిసోఁకవినువాఁడు తాతపొక్కిటిచక్కిఁ దనరువాఁడు
మేటిగుడికోట లేడింటమెలఁగువాఁడు। గాడ్పుకడలికవాఁకయగడ్తవాఁడు
తొంటికబ్బంపు మొదటిపల్కింటివాఁడు। కలఁకగడకొత్తు మాపాలఁగల్గినాఁడు

క॥ ఏతాదృగ్ధృతికంబుధి। జాతాదృక్పంకజాత శాతద్యుతికిన్
వాతాహతజాతాంబు। ప్రాతస్స్రోతస్వినీ నివాసక్షితికిన్.

క॥ పంకజగేహాగ్రహికిన్। కుంకుమ సంకుమద పంక ఘుమఘుమిత హిమై
ణాంకసు పరిమళిత విమా।నాంక బహిర్మహిత మంటపాంగణమహికిన్.

క॥ శ్రీపదప్రపదన్యసనా। భ్యసనామిత కేసరరసన పర్యంకునకున్
వ్యపనాధ్వాసనత్యసనా। భ్యసనక్రియ స్థైర్యసూర్య వర్యాంకునకున్.

క॥ సంసారసాగరసుమహా సార మేఘునకు ఘృణా మోఘునకున్
ససురాసుర హింసా భర। శంసాభరణునకు భక్తజన శరణునకున్.

క॥ కౌస్తుభమణి ఘృణిఘుసృణ పాయు స్తోమీకృత భుజాంతరాంత ద్యుతికిన్
విస్తుల తులసీధృతికిన్। గస్తూరీరంగపతికిఁ గమనాకృతికిన్.

వ॥ అర్పితంబుగా నాయొనర్పంబూనిన పాంచాలీపరిణయంబునకుఁ గథాక్రమం
బెట్టిదనిన.

క॥ ఆయాజ్ఞసేనశనయా। జాయాతకళ్యాణకథలు జనమేజయ భూ
నాయకుఁడడిగిన వైశం। పాయనుఁ డిట్లనియె సరసభాషా ప్రౌఢిన్.

క॥ పాంచాలదేశమున రాణించుఁ గాంపిల్యపురము నిజసౌధశిఖా
కాంచనఘట ఘట్టనగళి। తాంచిత రవిసేమి నిశ్చయదవప్రఁబై.

క॥ పాంచాలరాజధాని। పంచజనుల్ ధీప్రపంచ పంచేషుగురూ
దంచితమంచిక లాహవ। పంచముఖుల్ భూవిభవ పంచాస్యులహో.

సీ॥ అచటి ప్రాజ్ఞుల కమర్త్యాచార్యుఁ దజ్ఞాతఘణితి పత్రికవ్రాసి పంపె తెలియ
అచటి రాజనివాస మస్త్రాసనాభ్యాస భాగ్యంబునకుఁగాచు భార్గవుండు
అచటి కోమటుల యశౌధ్యతఁ జెవసరంబై యాప్పపదియై కులపుగఁ బంపు
అచటి రెడ్డికొమాళ్ళనల సాలాయాథపాణి నాఁగునకడుగు ధాన్యంబుకొంత
అచటి యొకపాటిదొర మదహాస్తులకును। నెత్తుగున్నలు దిక్కుల మత్తకరులు
గీ॥ అచటి లేరాచలాయంపు టలఁతి తేజి। కింత రెండవ తరబడి యింద్రహయము.

ఉ॥ కొండలు ప్రక్కలించుకొని కుండలవంచిన జాడ జాతిగా
నుండుమదప్రకాండము పయోనిధి దాఁటి విరోధిఁదత్ప్రయః
కాండము తొండముంగొని తగన్నెగఁజిమ్ముచు బైటబైచు వే
దండములుండుఁ గొండలవిధంబున నెప్పుడు నప్పురంబునన్.

మ॥ కటకక్షోణి తురంగసంఘములకున్ గంజాప్ర తేజీల కు
త్కటవాదం బొదవంగ మీకు నడ మీకా నిబ్బరం పంగ మె
న్నటికిన్ వేరని పోరుదీర్ప నడుమందామెండి యింద్రాశ్వముల్
నటనల్ సేరిచెఁ గాని చోఁ గను లెటుల్ ధారాధరత్వోన్నతుల్.

శా॥ చూడంజూడ నొయారముల్ గులుకు రాజుల్ రాజమార్గంబులం
గూడంగూడ విరాళిఁ జేల్చిన లతాంగుల్ తల్లతాంగుల్ కడుం

బాడఁ బాడఁ మనంబులొందఁగిన సమ్యగ్గాయనగ్రామణుల్
వాడన్వాడఁ గణింపనొప్పుదురు కేవల్ గుప్ప నాప్రోలునన్.

శా॥ కాంపిల్యప్రమదామణుల్ మణిశిలాకారూపరేఖాకళల్
శంపావల్లి మతల్లి కాంతను శిరీషల్ పూర్ణిమాసక్తన
క్తాంపాకంప పరంపరాద వదనల్ తారుణ్య నైపుణ్య సూ
ర్యంపశ్యద్ధ్రుతమధ్యకార్శ్య లఖిలశ్యామాభిరామాకృతుల్.

క॥ అమ్మేటికోట పట్టుం। గొమ్మయగుం బాడవునకుఁ గొమ్మలపైఁ దేఁ
గొమ్మలజేజేమ్రాఁకుల। కొమ్మలకొనసన్న విరులకోఁతలె గుఱుతుల్.

క॥ అప్రోలు చెప్పనొప్పగు। నప్రోలూఖలఖలారి వరధాన్యహతి
క్షిప్రకర ముసలవిసరా।బ్జప్రద్యోతన కులాధిపప్రకరంబై.

చ॥ ద్రుపదుఁడు రాజు తత్పురికిఁ దుందిలభృత్య ధరీకృతామర
ద్రుపదుఁడు సప్రమర్మధ విరోధిశిరోధి మణీఘృణిస్ఫుర
ద్విపదుఁడు చక్రవాళ పరివేష్టిత భూభువనార్థి సైంధవ
ద్విపదుఁడు శాశ్వతాత్మ శమథద్విపదుండు నృపాలమాత్రుఁడే.

క॥ ద్రోణాచార్యుల సమర। క్షోణిని నిర్జించునట్టి సుతు వాసవభూ
పాణిగ్రహణార్థం గ। ళ్యాణిఁ దనూజాతఁ గాంతునని యతఁడంతన్.

శా॥ గంగాతీరముఁ జేరి యాద్రుపదభూకాంతుండు కాంతారవా
సుం గళ్యాణ గుణాఘృణాంబునిధి యాజుంగోరి యాచార్యవ
ర్యుం గావించి సమస్తసంయములు పేర్కొంచుం బుత్రకామేష్టి చే
యంగా సాంగసమాహుతి గ్రహిళమా నాహోమకుండంబునన్.

శా॥ జ్వాలాభీల విశాలదేహుఁడు మహాచాపాసి భాస్వత్కిరీ
టాలంకారుఁడు వర్మధారుఁడు శతాంగారూఢుఁడై పుత్రుఁడ
క్కీలింబోలి జనించె వెంటనె మృగాక్షీరత్న మత్యుల్లస
ద్బాలేందూపమఫాల బాలవికసత్పద్మాస్య జన్మింపఁగన్.

క॥ ఇంచిన వేడుక నపుడుద।యించిన సుతకృష్ణ సుతుఁడు ధృష్టద్యుమ్నుం
డంచు నశరీరవాణి వి।రించి సమముల్ మెచ్చ నుచ్చరించె నిజేచ్ఛన్.

గీ॥ యజ్ఞహుతవహ్నిఁ జనియించు యాజ్ఞసేని। సంజకడమబ్బు నడుచక్కిఁ జంద్రరే
చిగురుక్రొమ్మావి చేరిన చిన్నిచిలుక। నిచ్చలపుఁగెంపుతాళిలోఁ బచ్చవోలె.

క॥ ఆక్షితిపతి యాజునకున్। దక్షిణధేనువుల లసదయ చేసి ప్రజన్
రక్షించి సుతుల నిద్దఱ। వీక్షించి ప్రమోదలహరి విహరించె రహిన్.

ప్రథమాశ్వాసము.

మాఃఖ్యాతముగా మఖాగ్నిముఖ సంపూర్ణోదయా కోకిలా
జెకిగ్ఫ సుధార్ణవామృత సముద్రీనిద్ర వామ్మంచు హే
లాశైనూకల సౌధవీధిల జోలల్పాడి యాడింతు రా
లావణ్యంబుఃధుల్ వధూమణులు తొట్లంబెట్టి రాజాత్మజన్.

॥ కోకిలావె తయఃపించు కుచములించు। కోకిలావేణి మధుమత్తకోకిలాత
వాత ప్రపద వధూటీలలామ యొక్క। నాఁటఁ జెంచుకునూయుఁ బూఁటఁబెంపె.

॥ రాజుంజదువన్ గేయమ। జేయతఁ జేయంగ సాము చేయన్ ఖడ్గా
స్త్రేయన్ హయమెక్క నుపా। ధ్యాయులకడ బాల్యమునను ద్రౌపది నేర్పన్.

॥ పేయుఁగతోరమార్గణము లివ్వలికవ్వలి కద్రిధామయుఁగా
శైయు ధరాస్థలిన్ సబిళి వెంటనె గాంగరుధిరంబులేనఁగాఁ
జేయును సుగ్గనూఁచములు చెట్టును జట్టును గొట్టి బిట్టుగా
నాయనలాయన ప్రభవుఁ డాయన యౌవనగర్వసంపదన్.

॥ తప్పక్కని చెలువ వాఁగన। ప్రముచ్చిల్కు పనాల్గుకంబములయోరాటము మే
ల్లుచ్చులను గచ్ఛకాయలు। నచ్చన గండ్లాను సరివయస్యాతోడన్.

॥ నూఁగుఁ జేంట్లన ముంగురుల్ ముడికిఁగూడ। రేఁగుఁబండ్లన బొమ్ము...
లేఁత చమలాఁడ పోఁడిమితోఁ గుమారి। గోఁగుఁ గామపిండంబునఁ గొలిరయు...

॥ చొక్కపుఁ గట్టుగట్టి పిరిచుట్టుగఁ బుట్టముఁ జుట్టి చూసితా
గ్రక్కునఁ జైటవైచుఁ బ్రజగర్గాన ముంగిటికేఁగి డాదిబా
ఒక్కటికఁ గొయ నాత్మపతి గోర్జుఁ డౌనఁనఁబోయి శీర్షమున్
జక్కగ వాంచు నిండుముఖి శైశవయౌవన సంధిసంధిన్.

॥ చొక్కపు మల్లెమొగ్గలయి చూపటకన్ బదరీఫలంబులై
చక్కని పోకలై విరులచెండ్లయి నిద్దపు నిమ్మపండులై
చక్కని బొంగరమ్ములయి జక్కవలై యపరంజిబిందెలై
మక్కువ లుక్కి పిక్కటిలె ముద్దియకుం జనుగబ్బి గుబ్బలుల్.

॥ జిగిలోజిగి మొగమునకున్। బిగిలోబిగి చన్నుఁగవకుఁ జేపటికనులోఁ
దగు పేదటికము నడుమున। కిగురుంబోడికి వయోమహిమ సహజోక్కం...

ద్రా॥ కన్నులువిప్పలై నగుమొగంబునకుం దగువన్నె దెచ్చె నన్
చన్నులుగొప్పలై యురముచక్కికి వన్నియ దెచ్చెఁ జెన్నరుల్
వన్నియ దెచ్చె సోగలయి వాటపువెన్నునకుం గటీతటం
బున్నతిగాంచి కౌనునకు హాయన వన్నియ దెచ్చె నిచ్చలున్.

సీ॥ కచపాళిరుచికేళి గప్పగప్పినయప్పుడె పికిలి పిల్లివట్టించుకొనిరొ
జఘనభారము కొంతజనియించినప్పుడె రథమునకలఘు చక్రంబమర్చె
మందయానప్రౌఢి సంకుగొన్నప్పుడె యంచతేజీఁగట్టె నరదమునకు
గొప్పలు గుబ్బలైనప్పుడె జైత్రయాత్రకుఁ బూర్ణఘటు లెదుర్పడియెననిమె
నింతిబొమతీరుగనిన విల్లెక్కువెట్టెఁ। జూపుక్రొవ్వాఁడి చేతింక దూఁపుదొడిగ
బంచబాణున కెటువంటిబలిమి యెంత। జయముగలిగించెఁ బాంచాలి జవ్వనంబు

ఉ॥ సింగము లెన్నిపుణ్యములుచేసెనొ యేమితపంబు గాంచెనో
భృంగములుం గురంగములు నేసుకృతంబొనరించెనో నదీ
భంగములున్ భుజంగములు బాపురె ద్రౌపదియంగముల్ బలెన్
సంగతిగన్నవంకఁగద చాలఁబ్రసిద్ధములయ్యె నిద్ధరన్.

శా॥ కాంపిల్యంబున కెంతకీర్తిగలిగెన్ గాండీవికెంతశ్చై నై
ర్లింపప్రస్తుత బాహుతేజమల కీలిజ్వాల కెంతయ్యె ని
ష్కంపప్రాభవ మెంతవార్తఁదగెఁ బాంచాలోర్వి కెంతఖ్యాతిన్
సంపాదించెను యజ్ఞసేనుఁడిలఁ బాంచాలీవిలాసంబులన్.

క॥ ఈరీతి వయసువచ్చిన। నారీతిలకంబు శుభమునకుఁ గౌంతేయుల్
రారే వత్తురు దామని। రారే రాయఁడు స్వయంవరము చాటించెన్.

ఉ॥ చాటినవార్త దిక్కులఁ బొసంగవినఁబడినం గళింగ క
ర్ణాటకలాట భోట కరహాట వరాట వసుంధరాది రా
డ్ఘాటము హాటకప్రకట శాటికిరీట వినూత్నరత్నముల్
పాటిలఁదాల్చి రాఁదొడఁగెఁ బాటలగంధి వరించు నీటులన్.

సీ॥ కటకంబుచేరి కీకటభర్త పనిచెక్కడపుఁ జొక్కటపు మకుటంబుదాల్చె
మకుటంబుగాదని మగధనాథుఁడు ధగద్ధగలీను కుళ్ళాయి తగధరించెఁ
గుళ్ళాయిగాదని కొనచుంగుపిడుపుతో దహళాధిపతి చుట్టెఁ దగడిపాగ
పాగగాదనుచు లంపాకపాలుఁడు గట్టెఁ జెంగావి సరిగంచుజిగిరుమాలు
మజిరుమాలువుగాదని మత్స్యనేత। చెంపసిగఁ గెంపుతాయెతు చేరుఁజేర్చె
గొరసిగమాని సెరి సేసకొప్పుఁ బెట్టె। మొగిలిరేకులు ముడిచెఁ గాంభోజవిభుఁడు.

సీ॥ భోటభూభుజుఁ గాంచి లాటభర్త లలాటపట్టిఁ గప్రపుఁజుక్క బొట్టుపెట్టెఁ
జుక్కబొట్టుండంబు చూచికాదనిత్రోచి రేఖమీఱ విభూతిరేఖ దీర్చె
భూతియేతరంచుఁ బోనిచ్చి పన్నీట నామంబు పదనిచ్చి నాభిఁ దీర్చె
నాభినామము పుచ్చి శోభిల్లు మృగనాభి కలికపోలిక తిలకంబు దిద్దె
నీటుమీటాయెఁ బాంచాలి నను వరించు। నంచురాకొట్టు దట్టమోమ మెట్టెచూచి
యట్టులైనను భట్ట నాకట్టువర్గ। మిక్కడనె యుత్తు ననుచు నీలెక్కనిలిచె.

శా॥ ముష్టిగ్రాహ్య బహూపవీతకము దోర్మూలా చ్ఛపచ్ఛోటికం
బుస్తాధ్యాయ సమస్తపుస్తక వృతవ్యాసమ్ము రుష్ణానిమ
త్కృష్టాధోంశుక నాగవల్లి తురగస్థపాణ్యంజలి స్వస్తియా
క్లిష్టగ్రాహ్య సుధీజనమ్ము చనుదెంచెం దత్పురీవీధికిన్.

సీ॥ ఇప్పుడే తెంచితిరే లెస్సలా మీపురాణంబు విందు రారా చవారు
మువఘానికి క్షేమమా సామమాద్యంతముల్ మావద్ద నభ్యసించె
మా ష్యుఁడే వారిమాధ్వరి పిన్ననాఁడ మునుచెప్పితిమి కాండత్రయంబు
సోహమో హా కంటిమే హరిన్ మనజనార్దను సూత్రపాఠ మెండాఁకవచ్చె
నారసింహయ పేరిటి నడిమివాని। వడుగుచేసితిరో లేదొ పడుచుపెండ్లి
కింటిపేకద యనుకొంద్రు వీధిఁజేరి। యుత్సవముఁ జూడవచ్చిన యూళ్ళద్విజులు.

సీ॥ దట్టంబుగ నిటలపట్టిఁ బట్టియలుగాఁబెట్టిన తిరుమణుల్ పేటులెగయ
గట్టిగాఁగఁబ్రపన్న కట్టుగాఁగట్టిన శీర్షంపుఁదిరుముడి చేలలెగయ
మడకత్రోఁబట్టు పచ్చడపుఁ గప్పులలోన జగ తిరుమణిపొడల్ సందడింప
నొకచంకఁ దిరిపగూడొక బుజంబునఁ దివాసానిన ముదిపిళ్ళ డంటినడువ
నళఘుసింగరి యుప్పలియప్పయాళు। వారుభట్టరు పొటరు వడఘునంబి
యప్పగారాదిగాఁగల యఖిలదేశ। వాసులాచార్యపురుషులు వచ్చిరచట.

క॥ పుడమిన్మోకారించిన। వడితోఁ జేయూఁది శ్రీనివాసయగారే
యడియేనని యొండొరులుం। బడి రయగాం ద్రసలు పెంటపట్టిన కచటన్.

ఉ॥ చేదలిరద్దముల్ గొనలఁజేరిన వెండికడెంబులున్ మొడల్
పాదములున్ నొసల్ పసపుపట్టెలు వీనుల లక్కయాకులున్
జాడుకొనంగఁ బుట్టములు ఘాసిలఁబ్రోల్గుచువంగ నేర్పరుల్
వైదికజాతి ముత్తయిదువల్ చనుదెంచిరి ప్రోలుచేరఁగన్.

ఉ॥ జెట్టియు బక్కగొల్లయును జేటికలిద్దఱు బంట్లు నెత్తిపైఁ
బెట్టిన బోనపుట్టికయుఁ బెంచినదాదియు మైలసంతఁగొ
న్నట్టిహయంబుపై యరుసునప్పల బాపనవెచ్చగాఁడు రాఁ
జుట్టపు రాచపల్లకులు చూడఁగవచ్చె నృపాలువీటికిన్.

చ॥ పసపిరుపూఁత మోమిరచ పట్టుపటంగము చీరగట్టి తాఁ
గసిబిసి యమ్మకమ్మనకుఁ గానివిజాళ్ళు నమల్పొలంతితో
నసిమి బుజంబుపై నిసువు నాని కటీతటిఁ గూనలమ్మకో
కెసఁగిన కట్టుగట్టి యొకయింతి నడంగని యూరఁ గోమటుల్,

ఉ॥ ఎద్దులఁజూచి మెచ్చుటల నిద్దఱుముగ్గురు నవ్వులాడుచో
గ్రుద్దుల గుంటుపోక కొలకున్ బసమొట్టుల జొన్నదుక్కిలో
నుద్దులనుద్దవుం బరువుఁజూపుటలం బెడమూటచల్లులన్
గద్దఱికో డెరెడ్లు నడగాంచిరి గంజిమడుంగు రింగులన్.

ఉ॥ కట్టిన పెద్దపుట్టములు కమ్మలతోఁబడి కేల్గళంబులం
గట్టిన పైఁడిపాదములు గన్పడభర్తల నింటివద్దనే
పెట్టి తనూజుఁడల్లుఁడును బెద్దఱికంబున కంటివెంటరా
దిట్టలు రెడ్డిసాను లరుదెంచిరి పుక్కిటి వీడియంబులన్.

ఉ॥ నట్టువముట్టుకాండ్రు కెలనంబారికుండలు పువ్వుదండలన్
బట్టిన బాదిగిన్నియలు పళ్ళెరముల్ పయిగంటుమగ్గవుం
బట్టురువారమట్టు శివబాపనతండము వెండఁ గోఁడెకాం
డ్రట్టునిటుల్ బరాబరుల నగ్రమునం దతికారులేగఁగన్.

శా॥ వీక్షానద్ధ విశుద్ధయాన మసకృద్వీటీద చేటీసుతాం
సక్షుణ్ణాత్మకరంబు పశ్చిమచర స్వస్వర్ణ సంధాయకా
ధ్యక్షానీత భటార్భకంబు జననీతాలక్రియం బర్థి
వన్నిక్షేపంబు దిగంతదేవగృహ గాణిక్యంబు చేరెంబురిన్.

శా॥ లంకారాజ్య ధురంధరాభిముఖ లీలాభాష్య కృద్భవ్య ప
ర్యంకాభోగశయా శయార్పిత గదాహంకార నిర్భిన్న ని
శ్శంకాతంక విశంకటాసుర శిరస్సంయుక్త ముక్తామణీ
పంకానద్ధ కిరీటపాటన పటుత్వాశాయుధా శాంబరా.

క॥ విట్కంఖాణ ఘృణీ ప్రావృట్కాల పయోదరచిత వేణువినో
చూట్కుడుత నాచమాముఖ। నిటాల్కముక సకలసుకవినికర

పంచచామరము॥ మరుద్వృతా సుధాప్రవాహ మధ్యహృద్య మంది
మరుద్వృథా విరోధకృద్వి మర్దనాసికుర్దనా
గరుద్రుధాతుకార్థ బద్ధగంధ వాహనా
గురుద్రుధార్మికాప్తగుప్త గోత్రజైత్రకీర్తికా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్రభజన ముద్రకవి పట్టభద్ర కాద్రవేఁ
సరస సారస్వతలహరీపరిపాక కాకమానిప్రబోధ బుధక
రామలింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయ మూర్తి నామ
పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ బ్రథమాశా

పాంచాలీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

శ్రీరంగధామపోషిత। సారంగలలామ చక్రశంఖస్రేంఖ
త్తోరంగసీమకమలా। నారంగఫలామలస్తనన్యస్తకరా.
అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.
గాంధారితనయాగ్రణీరచిత లాక్షాగేహ భూహవ్యవా
ట్సంగజిక్కక యేకచక్రపురి భిక్షాదీక్ష సంసార దు
స్సంఘందాటి ధరాసురాకృతులతో శ్రీసత్యవత్యాత్మజా
జ్ఞం ధర్మానిల శక్రభూముఖులు పాంచాలోత్సవోత్సాహులై.
ఉ॥ అలఁతియరంగుసుంజవికె యావపుబూడిద పూఁతకోఁత పెం
కెంపు గురంపునిండు ఘుటికాక్రయధాన్యపుఁ గువ్వలాసనం
బులు గొంకెతోళ్ళ జాగిలపు ముంగిలిచట్టులు చట్టిమూఁతలుం
గలుగు కులాలగేహము ప్రఘాణము చేరిరి పాండునందనుల్.
క॥ అట్టియిలుకాఁపుఁ బాడగని। నెట్టీ యీపూఁటకిట వసించెదమిన్నా
పట్టని యచ్చటఁగుంతిని। బెట్టి నృపులుచనిరి ధరణి భృన్నగరికిన్.
వ॥ చనిచని పలుచని రాచనిలయంబులు దెలుపని వెలిపాళెంబులు గడచి [illegible]
ఒడంచిన జడ చిత్రవర్ణ పర్ణతూర్ణ రతగపతగక్షత గాత్ర శతసత్ర [illegible]
తా కలితాభినవ సౌరభ సౌభాగ్యనభస్వద్విభవ పరాభవ విధావిత [illegible]
ధారంబగు పరిఘాపారవారంబు విడిచి యరాబులోనడిచి ధరాసురా[illegible]
ణంబు వెంబడింబడి యంబడరిన యంగడియంగడిం గనుపించి [illegible]
చరణపట్టాంబర డంబర నూతనకేతన చామరస్తోమ రమణీయ [illegible]
జపాకిసలయప్రసూన నానావితాన కాయమాన వితానంబు [illegible]
కాశ రహితప్రవేశ కురుకుకురుకాశ్మ కరూశ కోసలాది దేశాధీశ [illegible]
స్కంధావారంబులు చేరి తదీయ భూరిభేరీ శంఖపణవ కంఘాకాహళ [illegible]
విశృంఖల ఘోషణాశేషమానుష కోలాహలంబులచేత నూతన [illegible]
భంగివెయ్యారులునై యేరులు దెంచుకొన్న తెఱంగున సత్త్వ [illegible]
బుల చందంబున ఘూర్ణిల్లుచున్న ప్రజంగాంచి యన్యోన్య [illegible]
ప్రణామోపగూహనంబును బరస్పర బంధువృత్తాంత ప్రశ్న [illegible]

పరిణయపత్రికాపఠన కంపితోత్తమాంగంబును గగనయంత్ర విలోకన నిటలతటఘటిత ప్రసృతిపాణియు నిజసహచర సుహృద్వియోగ ముహు ర్ముహు ర్బాహుతలాహ్వ పాదాంగుష్ఠ దీర్ఘోత్క్షిప్త దాశావలోకియు శ్రవణరాహిత్య హస్తమస్తాభినయ వార్తా ప్రవర్తకంబును ద్రౌపదీ కృశోదరీ దర్శన వసంతసమయా వ్యథారథాంగాస్త్రా లోకనా కులంబును బాంచాలీ సమాగమన కాలక్షేప నిజనివేశ పౌనఃపున్యగమనా గమన కేవల వలమానమానసంబును నైన మానవసంఘంబునడమం జొచ్చి సమీహిత సమీప సమీచీన చీనాంశుకాంచల సంస్పృష్టిమాత్ర సంతుష్టచిత్తులను వృత్తకక్షో రుహముఖ క్షణదాధ్యక్ష వీక్షణ క్షణక్షత క్షణక్షణ క్షుత్పిపాసాక్లేశులను నిర్దయ సమ్మర్ద మధ్యమిథ్యామధ్య హాస తుక్కులటాకులస్థల కులవిమర్శి దూరదర్శి విపశ్చి ద్విటులను ననేకహాయనంబుల కగపడి యొండొరులం గొంగులాడిసి వ్యవసాయ వ్యవహార ఋణవ్యాజంబుల కెమరుపలుకులం గొట్టులాడు నాగ్రహారిక గ్రామ ణులను గాలుమెట్టుటకుం గేలుదట్టుటకుం జీరచించుటకుం గేరడించుటకు నిష్టం కించి ముష్టాముష్టిం గచాకచిం గలహించువారల వహించుకొని చేపట్లకుం బూన జానపదులను బదగుఱైదుగు రత్తఱి నద్దులై పిడిగ్రుద్దులాఁటకుఁ గాలుద్రవ్వు నితరేతర త్రుటితోపవీత జానుతలాంగుళీ పంచకసంచర ముష్టపరిభ్రష్ట పరిణయా ష్టాదశవత్సర మత్సరభూవియచ్చర వత్ససముచ్చయంబులనుజూచి నగుచు సవ్య సాచిముఖులు కృతహోమధూమ ప్రకాశంబు వినిర్మితయంత్ర మత్స్యంబు గంధా క్షతమాల్య సమర్చిత పంచకాండ ప్రకాండ కోదండ దండంబు చతుస్సీమా పరి వృత కుసుమవాసనాలంకృత సర్వసర్వంసహాధిప విరచిత సమంచన్మంచ సంచ యంబు పాంచాలగోత్రాకళత్ర వేత్రధారాదూర నివారిత మనుజవ్రజంబు మహా రాష్ట్రభటభుజాలంబి చర్మభస్త్రికా శస్త్రపన్నీర ధూతధూళిపాళీభరంబు కప్ర సామ్రాణిధూప ఘుమఘుమాయమానంబగు రంగప్రదేశంబు ప్రవేశించి రంత.

తే॥ చుక్కఁ బెట్టి గట్టి హురుముంజి చౌకారపు ముత్తియంబు చే
ర్చుక్క యమర్చి చెక్కులను జొక్కపుపంజుల కమ్మలుంచి య
వ్వక్కన మీఱుమేలు కడియమ్ములు గొమ్మని వ్రేలిపచ్చరా
చెక్కడపుంగరంబు దయచేసి తనూభవుఁదల్లివంపినన్.

గీ॥ తెఱవకై దండయందు యందియలు మ్రోయఁ । గంకణకరాబ్జహతిఁ గాంచి గజ్జుమసఁగఁ
గచభరకుచావలగ్నముల్ కంపమొందఁ । గంబుకంధర యంతఃపురంబువెడలి.

సీ॥ పాదమొక్కటి పట్టుపరపుపైఁ బవళింప మెట్టికపై యంఘ్రి మెలఁతయొత్త
నవటుపై నొరుగూఁత హస్తతలంబొప్పఁ గడమకేల్ విరిబంతిఁ గొఁరిలింప

నుకకపోలమునకు మూర్తికెంబనియూన నొకచెంప మకరిక కొడఁబడంగ
దామాడ్కి ముకురతటంబు పైనటియింప వలచూపు చేమోడ్పు చెలువఁబిలువ
నదిమిసావడి కొక్కింతపడమరంట। చక్కిచికొక్కవ్మ్న తుదపనుల్ నిక్కుచొక్క
టంపు టేకాంతసౌధంబు టాకులోన। యువతి పాంచాలి కొలువున్నయవసరమున.

చ॥ గ్లతటంబునం జెమట గ్రమ్మ హుటాహుటి బోటివచ్చి యా
పల్లవపాణి నిన్ బిలువఁబంపిరి నన్నిటు రాజుగారనం
బల్లకినెక్కి యా కొరకొమారిత గొల్లలు సౌవిదల్లులున్
జిల్లరదాసులూడిగవుఁ జేడెలు చెంతల సందడింపఁగన్.

ఉ॥ కట్టలుకట్టలై తనదు కట్టెదుటన్ జయవెట్టి పాటనల్
పెట్టెడుసొమ్ములుపెట్ట కొరబిడ్డయి పుట్టుటకున్ ఫలంబు నెం
దిట్టి నొయారమిట్టి యొఱపిట్టి గభీరత యిట్టి రాజసం
బిట్టికుమారిఁగంటిమె మహిన్ననియంచు రహిన్నుతించఁగన్.

క॥ అల్లనఁజని రంగస్థల। మల్లంతటఁ గాంచి కాంచి కాంచితఘంటా
వెల్లన్నతి కటికార్భట్ల్లి। బల్లకిడిగి పల్లవోష్ఠి పదచారిణియై.

సీ॥ జొత్తపొత్తి రుమాలు బిగివెన్కఁగట్టిన హెగ్గడుల్ కైవార ముగ్గడింపఁ
గడవన్నెయడపంబు గట్టిసావడచెక్కి శుకవాణి తెలనాకు చుట్టియొసఁగ
జోర్నాల రుచితటిద్ద్యుతులు తోరణకట్టు రమణుతీద్దలు చామరములువీవఁ
గంకణక్వణ నిక్వణము జక్కిణిద్రొక్కఁ గరటియాన యొకర్తు సురటి విసరఁ
బిక్కటిల్లిన చనుకట్టు బిత్తరింప। కొలుయలరిగ లిందుముఖు లండనొఱసిపట్టఁ
గడమ యుడిగంపుఁబడఁతుకల్ కదియ నరుగు। దెంచెఁ బాంచాలిరంగ ప్రదేశమునకు.

సీ॥ నెఱిపెట్టికట్టి నిండుచెంగావిపైఁ గాంచికాఘంటికల్ కళవళింపఁ
గులుకుగుబ్బచనుంగు కొంగులోహారాళి లేముత్తికంబులు లెక్కగొదవ
వెలలేనినీరు కెంపులకమ్మపంజుడాల్ తేటచెక్కులఁ బిల్లదీపులాడ
లలితసీమంతలలంతిమణిశ్రేణి వేణి[illegible]ణీభర క్షోణిగునియఁ
బాణినింద్రాణి కడియంపుటాణిపాణి। ముత్తియంబులు వెన్నెలమొలకలెత్త
మట్టియలుమ్రోయ ఘనసామ్రాజ్యలక్ష్మి। రమణిరాణించె రమణీయరంగధరణి.

క॥ రాజు ద్రుపదుండు రాజ। ద్రాజన్య సమాజముల యథాస్థానములం
దేజమునసుంచి వారలఁ। బూజలుగావించె సదయపూర్ణ హృదయుఁడై.

గీ॥ అప్పుడొప్పులకుప్ప కకుప్పవిభులఁ। దప్పకంటఱ ప్రభులఁ గందర్ప నిభులఁ
గొప్పకన్నులరెప్పలు విప్పికనుచు। నిప్పుడూదండఁ గొనినడల్ గుప్పళించె.

క॥ గంధవహ సఖసమీపగ। గంధాక్షత పుష్పధూప కల్పిత పూజా
బంధుర ధనురస్త్రముల సు। ధాంధఃపథయంత్ర మత్స్య మటుచూపవడిన్.

శా॥ ఆవేళన్ ద్రుపదాత్మజుండు సహజాహస్తాబ్జమునుంబట్టి బా
హావిన్యాసమెలర్ప దిక్పతులతో నాడెన్ దొరల్ వింటిరా
యీ విల్లెక్కిడి యెవ్వఁడేని గగనప్రేక్ష్యోచ్చలల్లక్ష్యమున్
రీవిన్ బంచశరిన్ హరించినయతండే భర్త యిక్కొమ్మకున్.

శా॥ బాహాస్తంభ విజృంభమాణ బలశుంభత్కీర్తికిన్ జాపవి
ద్యాహంకార పరాక్రమక్రమణ దక్షారాతికిన్ ఖ్యాతికై
యాహా నేఁడిదె కేల విల్లుగొని లక్ష్యంబేసి పాంచాలిఁగొన్
బాహుయాత్పన్నన కిట్టిచో నెడలు డాఁపంజెల్ల దొక్కింతయున్.

మ॥ అనియాసల్ గనిపించనాడి ప్రభుచర్యల్ గాంచి పాంచాలి కి
ట్లనుదిగ్దేశ మహీశకోటి భవదీయఖ్యాత కళ్యాణ ద
ర్శనవాంఛం జనుదెంచెఁ గాంచితె జరాసంధాంశు మద్భ్రా సుయో
ధన దుశ్శాసన శల్యసాళ్వముఖ నేతల్ వీరు శాతోదరీ.

మ॥ ఇతఁడంగేశుఁ డతండు కేరళవిభుం డీరాజు చేదిక్షమా
పతి వీఁ డాహవదోహలాహిప మహాబాహాకరోరాసి ఖం
డిత ఖండేతర గర్వధూర్వహనుఁ డీనేపాళుఁ డారట్టక
క్షితిపాలుండు విలోకనీయుఁడు సుమీ శీతాంశుబింబాననా.

శా॥ ఏరాజుల్ సరిసాటి సోదరశతం బిర్వంకలం గొల్వఁగా
రారాజు న్మరిచీరికింగొనఁడు నీరంధ్రాప్త సంపత్కళన్
రేరా జన్వయకర్తగాఁగల కులశ్రేష్ఠున్ గళాకోవిదున్
రారాజుం గనుగొంటె మానధనున్నిన్ రాకేందుబింబాననా.

మ॥ అర్ణోరాశిఁ దృణీకరించి వెలిచెట్టుట్టిట్టు గావించి దృ
క్కర్ణస్వర్ణ పదాంగద ప్రియసఖుం గద్దించి యుద్దామ సం
పూర్ణోదారత నీడు జోడుగనఁ డీభూలోకచింతామణిం
గర్ణుం గంటివె వర్ణనీయుఁ డబలా కర్ణాంత నేత్రోత్పలా.

సీ॥ కాంభోజ భూభర్తఁ గంటివా కమలాక్షి వరహయారోహ రేవంతుఁడితఁడు
కాశ్మీరమహికాంతుఁ గంటివా కంజాస్య కుంకుమపంక భోగాంకుఁడితఁడు
గాంధార ధాత్రీశుఁ గంటివా గజయాన సప్తతంత్రీవాద్య చతురుఁడితఁడు
గౌళధరాధ్యక్షుఁ గంటివా కనకాంగి సంగీతవిద్యా ప్రచండుఁడితఁడు

కుంతలాధీశుఁ గంటివా కుందరదన। వదనఘూర్ణితపూర్ణిమా వరనఖేందు
మందగమనా ద్వయీయా ధూయమానచమర। వాలహేలాచలత్కచవ్రాతుఁ డితఁడు.
క॥ అహితమహీతలధవజవ। సహితాహవ మహితబాహు జయధూర్వహునా
గ్రహగహన దవదహనుని౯। మహామహునిఁ గంటె వీనిమహిళాదహళు [illegible]
సీ॥ అకళంకవరపంక హరిణాంక హైమాంబు గంధసారము వాఁడు సింధునృపుఁడు
స్వర్గణాధినుతశోభి మృగనాభి శాదంపు గీరునామము వాఁడు కేరళుండు
ఫణిబృందకురువింద మణికుండలయుతంపు సిగతాయెతులవాఁడు మగధరాజు
కిటిబద్ధపరిశుద్ధ పటనద్ధకాంచన త్సరుకఠారము వాఁడు దహళనృపతి
మంజుహారుముంజి ముక్తానురంజిచరణ। కంజమంజీర రుచివాఁడు [illegible]
కుంజరుఁడు మంజులామోద వంజులాగ్ర। కబరికావిభ్రమము వాఁడు [illegible]
సీ॥ హిమభానుమేనల్లుఁ డితని లావణ్యంబు దలఁచిన మశకమాత్రమ్మ సుమ్ము
శతపత్త్రదాయాదుఁ డీతని తేజంబు ముందరను ఖద్యోతమాత్రమ్మ సుమ్ము
చతురాననబ్రహ్మ యితనిఫాక్కిటి తామరకుఁ బరాగాణు మాత్రమ్మ సుమ్ము
నిఖిలప్రపంచంబు నిక్కమీతనిడొక్క ప్రక్కకు మెతుకుమాత్రమ్మ సుమ్ము
మనుపఁబుట్టింపఁ ద్రుంపసమర్థుఁ డీవి। భుండు పదియాఱువేలాఁడు పిండు [illegible]
మిండతీకమునఁ గడముట్టు కుండుమనసు। వాఁడువీఁడమ్మ యదువంశ [illegible]
సీ॥ అనిరుద్ధుఁ గంటివా యనిరుద్ధబలశాలి బాణకన్యా బహిఃప్రాణమితఁడు
బలభద్రుఁ గంటివా కలభద్రఢిమసారు రేవతీ గుణవతీ జీవమితఁడు
ప్రద్యుమ్నుఁ గంటివా ప్రద్యుమ్నకేయూరు రతికథాశ్రుతివిధా రసి [illegible]
సాంబునిఁ గంటివా కంబునిభగ్రీవు లక్షణాక్షేక్షణాపక్షమితఁడు
సాత్యకియితండు కంటివా సత్యకీర్తి। నర్తకీహస్తగళిత సంతానసూన
మంజరీకారితానంత మండలాంత। తారకుఁడు శౌరితమ్ముఁడో [illegible]
క॥ అనుచుఁ దోడెచ్చరించఁ గన్గొనుచు రాఁగఁ। గనివిని యెఱుంగని విలాస [illegible]
పొచ్చెమించుకలేని యమ్మచ్చెకంటి। యచ్చెరువునొంది మచ్చెరా [illegible]
క॥ పాంచాలీచంచన్మణి। పాంచాలీ కనదురోజపాళిం జూళిం
బాంచాలీ కృతకుకురా। ట్చంచల దృక్చంచరీకచయముచరిం [illegible]
సీ॥ జడవగుల్ కొనుచూపు జలదాంతచంచల యలనవ్వుచూడ్కి వె [illegible]
కెమ్మోవిపైదృష్టి కెంపుతో నీలంబు కుచయుగాపాంగంబు సుధర [illegible]
మొఱుఁగారుపై వీక్ష మిహిరజాంబు చరంబు వలుదపొక్కిలి దిశ [illegible]
జఘనావలోకంబు జగతినాఁటినయమ్ము చరణకటాక్షంబు [illegible]

లోచనానందమొందఁ విరోచన ప్రభాచణా చక్రవాళా చలాచలాస్థ
లీచలత్ప్రభులతను నారాచమైన। రాచకొమరిత పాంచాలి చూచునపుడు.

సీ॥ కోసలాధీశుండు మీసముల్ వడిగొల్పె నంగిచేతులఁద్రోచె నంగవిభుఁడు
జముదాళిలోఁజేయి సవరించెఁ గురురాజు శకభర్తచౌకట్లు చక్కఁదిద్దె
గౌళభూభుజుఁడు బాగాలకుఁ జైసాచె బంటుపైసురిగె అంపాకనృపతి
చీరంబుతో బిఱ్ఱబిగిసెఁ గాశ్మీరుండు దహళుండు పూబంతి దావిగొనియె
సూరసేనుండు భుజములు చూచుకొనియెఁ। గుంతలములింతయొగదువ్వెఁ గుంతలుఁడు.
చంచల దృగంచలములు పాంచాలిఁ జేరి। యించుకించుక మీఁదవర్షించునపుడు.

మ॥ ధృతిదూలింపని పార్థివుండు మరుబారిం గాసిలంబోని భూ
పతి భూషింపని రాజు భ్రాన్పడని భూపాలుండు చేతోగతిన్
నతిగావింపని మేదినీశుఁ డొకఁడైనన్ లేఁడు పాంచాల రా
జతనూజాతనుజాతనూతన విలాసప్రౌఢి సామాన్యమే.

గీ॥ కలజనంబుల తలఁపులో వలపుగరఁచి। కరుపుగట్టిన బొమ్మ యాకలికికొమ్మ
ముజ్జగంబులు మోహాబ్ధి మునుఁగుటెట్లు। వనితపాంచాలియనిపించుకొనుటయెట్లు.

సీ॥ తులఁదూఁగు మౌక్తికంబులతోడ దంతముల్ లలితగాత్రము కల్పలతయొసంగెఁ
బాలిండ్లు వెచ్చించు భర్మకటాహముల్ ధరదయచేయు నితంబతటము
తిలపద్మములనిచ్చెఁ దీర్ఘనముక్కు మో మంబరంబుఫలించు నసదుఁగొను
నతనాభిశోభి పున్నాగంబుగొమ్మను బృథుచామరము సమర్పించువేణి
యొంచఁదగునీవిధీవిఁ దేలించెనౌర। కాకయుండిన ఘనకీర్తిగలుగుటెటులు
పటుకిరీటంబుగల నరపతికిఁగాని। కొంచెగానికి దొరక దీకువలయాక్షి.

క॥ కడుమింటిపోల్కి విడుమీ। నడుమింతయుఁ గానరాదు నఖములరేఖల్
నిడుమించు లీనుకన్నులు। నుడుమీనంబులకు నెక్కుడో హెూచెలికిన్.

క॥ చెవులారఁ బలుకుపలుకుల్। చవులా మకరందమునకుఁ జవులాదంత
చ్ఛవులాహా కుచములకో। కవులా వర్ణించువారు కవులాచెలువన్.

॥ చంద్రాంతఃపురకామినీమణి విలాసంబుల్ విలోకింప మో
యింద్రాదిత్య భవావరోధమహిళా హేళాకళల్ చూడ మో
సాంద్రంపుం బసిపాపయల్లు నవలాసౌందర్యమీక్షింప మో
రుంద్రశ్రోణులు మందగామినులు లోయారుల్ సాటియే దీనికిన్.

శా॥ ఒయ్యారమ్ముల యిక్క యిక్కలికి నేత్రోత్ఫుల్ల విద్యుల్లతల్
వెయ్యారమ్ముల కమ్మఖింటిదొరకున్ వెచ్చించుఁ బొమ్మంచులం
బయ్యాడుందల మంచుబిబముల సంబాళించుఁ గెమ్మోవి తా
లియ్యాఁడుందలమిన్న చన్నుగవతో నీడ్లాగిరీడాపటల్.

ద్వితీయాశ్వాసము.

మ. [illegible]ష్ట్రాంగంబుల డాలు మేలునగు మోమున్ముక్కు దృక్కోణమున్
ఇష్టాలాపములాడు జేనసలతో నిట్టార చక్కట్టు హా
స[illegible]ష్టి గట్టు నడంగు మధ్యమనుచున్ మూర్ఘన్యు లర్థించి రా
ష్ట్ర[illegible]స్య ప్న సహోదరీమణికి నేరీసాటి నారీమణుల్.

శా. ఈ లావణ్యవతీశిరోమణి తనూహేలాకళావార్థిలో
నోలాడంగలవాని భాగ్యమెసుమీ యోగ్యంబు సాధ్యేతర
శ్లోలత్వం బెడలింపఁగూడనియెడన్ బ్రోద్దామసంచారి భూ
పాళింబోలి మదాళికుంతల వివాహంబౌదు మంచుం దొరల్.

క. తటుకున మంచెడిగ్గుదొర దట్టిబిగించఁగఁ జూచు రాజా దు
స్పటి కటిఁగట్టు పార్థివుఁడు ప్రజ్ఞలుపల్కుచుఁ గార్ముకమ్ము చెం
గటి కరుదెంచి కాంచి విలుకైఁ గదలింపఁగనోడి గుండియల్
తొట్టుకుతొట్టుకన్ దిగులుదొట్టిన భూభుజుఁడయ్యె నయ్యెడన్.

మ. పటుచాపంబుఁ గదల్చనెట్లు కదలింపంగూడుఁగా కెక్కుపె
ట్టుట యెట్టెక్కుడుఁగాక యాకసమునన్ డోలాయమానంబుగాఁ
జటులంబైన శరవ్య మెనుశరముల్ సంధించి త్రెళ్లంగ నే
యుట యెట్లంచొక కొందఱుండిరి నిరుద్యోగాత్త చిత్తంబులన్.

మ. జవసత్వస్థిర సధిబంధుఁడు జరాసంధుండు గోరంత త
క్కువగా నెక్కిడి యుక్కుదక్కి పడియెం గోదండ దండాహతిన్
యవమాత్రంబు కొఱంతగా గుణము కొప్పందించి చేజారితా
మవలం ద్రెళ్ళిరి శల్యనీల శిశుపాలాదుల్ ధనుర్ఘట్టనన్.

సీ. కఠినకోదండంబుఁ గాంచి దండముఁబెట్టి తిరిగిచూడకపోనె మరుని [illegible]
దీనితో గాఁడవేల పోనమ్మురమ్మని లాటుఁడోడ్కొనిపోయె భూ[illegible]
తమపట్టినాకని కీసమకట్టి వశపోని విలువెట్టిరసితిట్టి విరటుఁడ [illegible]
విలుమట్టనేల రోఁతలుపుట్టనేల యీ యిలమెట్టరాదని యేగె[illegible]
చాలుఁ బదివేలువచ్చెఁ బాంచాలిదొరకి నట్టెకదనేఁడు సు[illegible]
గుట్టుతోనని తనవచ్చినట్టి తెరువె పట్టెఘోట్టాణుఁ గూడి యా[illegible]

చ. బలదేవాదులు యాదవుల్ పదరినం బాంచాలి కొంచెంపువా
రలకు గుండదు గూఢరూపముల గోత్రాదేవసంఘంబు [illegible]
పల నున్నారదె పాండవేయులకె లభ్యంబౌ వృధాయత్నముల్
వలదంచున్ వసుదేవసూనుఁడు వడిన్ వారించెఁ జేసన్నలన్.

క॥ నీలశిశుపాల పౌండ్రనృ।పాల జరాసంధలోక బంధుతనూజుల్
చాలించి వెనుకఁదిగిపిన। వేళన్ దివిజేంద్రసుతుఁడు ద్విజసభ వెడలెన్.
క॥ వెడలి కడుఁబుడమినల్గడ। గడగడఁగంపింపఁ గదలి కదళీకాండం
బొడిచియు కరివోలె వలగా। నడిచి నతుల్ చేసి ధనువునకుఁ జేసాచెన్.
ఉ॥ అక్కట దిక్కటీరసట దాహవతేజులు రాజులెల్ల వి
ల్లెక్కుడ లేకయుండ ద్విజుఁ డెక్కుడ కార్ముక కర్మమెక్కుడ
మ్మక్క యితండు విప్రకుల మాఱడి పెట్టె నటంచుఁ గొందఱే
యుక్కును లేక యిట్టిపని కొగ్గునెయంచు చొకకొందఱాడఁగన్.
శా॥ పూర్వాభ్యస్త శరాసముంబలెఁ గరాంభోజంబునం బట్టి వి
ల్మార్వీ ధూర్వహనంబుగాఁగ నవలీలన్వంచి పంచాస్త్రత
న్గీర్వాణాస్త్ర శరవ్యమవ్యయగతిం ద్రెళ్ళంగ నేసెన్ సురల్
శర్వాణీశుఁడె యీతఁడంచు సుమవర్షంబుల్ ప్రవర్షింపఁగన్.
శా॥ వీనింగన్నది తల్లిగాక నరుఁ డుర్విం బుట్టినం జాప వి
ద్యానైపుణ్యము లిట్లులుండవలదా యారా భుజాగర్వమా
హా నిశ్శంకధృతిన్ సతేజుఁడు ద్విజుం డాభూభుజుండంచు స
చ్చానం గాంచు వియచ్చరోచ్చయము మెచ్చంజొచ్చె విష్వచ్చునన్.
ఉ॥ ఎంతటివన్నెవెచ్చె గుఱియేసి యితండు ద్విజన్మజాతికిన్
వింతయటంచు రాజులగణింపక తిట్టుచు గేలిగొట్టుచున్
గంతులువైచుచుం దలకుఁగట్టిన చెంగగవైచి పట్టుచున్
గొంతులురాయఁ గోయనుచుఁ గూఁతలు వెట్టిరి గ్రామ్యభూసురుల్.
క॥ మనలో మనమిటు పొరిచూ।పున నుండిన నుంటిమేకముగ నుండినఁ గుం
భిని యేలమెయని భృగురా।మునిఁ దిట్టిరి శ్రోత్రియోత్తములు ముంగోపుల్
ఉ॥ ఆసమయంబునం దజహయాసమయాన యొయారిరంగ సం
వాస వసత్ప్రసన్న ముఖువాసవసంభవు సాయకాసనా
భ్యాస నవప్రభావ వృషభాసన శాసనవాసనాభరున్
బ్రాసవదామకంబు మెడపైసవరించి వరించెఁ బూజలన్.
శా॥ పాంచాలాత్మజ పాండునందను వరింపంగాంచి మత్సిల్ల రాఁ
బంచెం బంచినవాఁడు చుట్టుముబలెం బట్టిన్ సమర్పింపక
భాగించ చ్చంచలలక్ష్యమేయుమని మాయల్ పన్ని కన్నెం బ్రసా
దించె న్విప్రునకంచు నాగ్రహమునపై దిగ్రాజు లత్యుగ్రులై.

శా॥ రాజన్యాధముఁ గొట్టి పట్టణము చూఱల్వట్టి రాజ్యంబు వి
భ్రాజద్వైఖరిఁ గట్టికొన్నఁ గద కోపంబాఱుఁ బాఱుండు దో
స్తేజశ్చేది తలోదరింగొనియె భూదేవుండ నర్ఘ్యుండు ని
ర్వ్యాజుండే లతఁడుండ నిమ్మని రణవ్యాపార మేపారఁగన్.

క॥ పాంచాలరాజుఁ గదిసినఁ । జంచలపడి యతఁడు విప్రసభ మఱుఁగుచొరం
గాంచి ద్విజకోటి నిజబా । హాంచిత దండంబులెత్తి యనికిం దొడరన్.

ఉ॥ కన్పడి నవ్వుచుం బలికెఁ గాంచనగర్భకులోద్భవాళితోఁ
జెన్నలుమీరు సాఁపుడు శిష్యునిఁ జూడుఁడు ద్రోణదల్పడన్
విన్నదఁగ్రొవ్విదం గల యశేషవిరోధుల యీశిరోధులన్
జిన్నముఁ జవ్వరించు ననుఁ జెంతలఁ గన్గొనుఁ డండ యుండగన్.

క॥ అనఁ గాంచి యనికిఁ గొంచక । చను దెంచిన కురుబలంబు శతమఖజుఁడు వి
ల్లూని నిలిపెం గోపాటో । ప నటత్ఫణిబృంద మానకు బదనికవోలెన్.

క॥ గాఁ బెచి మొనసి చండిమ । గండిమ విక్రమము వాఁడు గాఁడనఁగా ను
ద్దండతరువృత్తి మారుతి । దండధరుండనఁగ దండ దారోఁకుననంతన్.

క॥ బలభిన్నందనునకుఁ గురు । కులతిలకున కపుడు పోరు ఘోరంబైనన్
దలపడఁ కఁబఱచెఁ బరచయ । మెలుఁగెఱుఁగన్ జేసి రెడ్డి యెఱుఁగునటుంచున్.

శా॥ తాలోత్తాల ధనుర్ధరుఁడు నరుఁ డంతంతం జెంతనే తెంచు ద్రో
ణాలంకుండు మరుత్తనూభవుఁడు లక్ష్యం బేసినం బోవు న
ప్పాలాశాంగుఁడు ధర్మజుండు కవలప్పాదాశ్వనుగుల్ సుమ్మనం
బాలధ్వంసకు శీతలోక్తి కలరెం బాలధ్వజుం డయ్యెడన్.

క॥ త్రిజగన్నుత బలమాద్య । ద్భుజునకు దుశ్శాసనునకు ద్రుపదసుతునకున్
విజయునకుఁ గర్ణునకు వా । యుజునకు శల్యునకు ద్వంద్వయుద్ధం బయ్యెన్.

మహాస్రగ్ధర॥ నరుదాఁకెం గర్ణుఁడంతం దరణితనయునిం దాఁకె గాండీవి తద్దు
ర్ధరదోర్దండాగ్రజాగ్రత్కఠినధనురితాస్త్రంబు లభ్రింబు గప్పెన్
నరుండొప్పెన్ శౌరి రాఁ ప్పెన్ ఖగములవిడుపుం దప్పెనప్పార్థుకుప్య
చ్ఛరధారల్ చేరివారింపఁగ వసమరి భాస్వత్తనూజుండు పల్కెన్.

శా॥ అంభోజాప్తతనూజుతోడ ననిసేయం గార్తవీర్యారి దో
స్స్తంభధ్వంసి పురారివైరి రణవాంఛం బట్టి కేల్గట్టి మ
న్కుంభీసంభవు ద్రోలఁ బెట్టిన ప్రవీణుండే నె యన్యుండు త
ద్గంభీరాస్త్ర నిపాత మోర్వఁ గలఁడే ధాత్రీబుధగ్రామణీ.

ఉ॥ నీజగవిటినేర్పునకు నీభుజశక్తికి నచ్చి మెచ్చితిం
జాజయశీలనానరుఁడు సూతజచెప్పిన వారిలోన నే
రాజను గాను విప్రుఁడను దానకు రాజనటున్న సగ్రభూ
తేజము జేయుమంచు సవిత్ప్రియనందనుఁ డేగె వెన్కకున్.

సీ॥ అనిలనందనుఁడు శల్యుని మొగంబై చెట్టుపడవైచి చూరఁబాఱిపట్టుకొనిరా
పట్టుపోఁదట్టి యుబ్బల్లిదుండల్లటు బిల్లమీఁటినయట్లు భీముఁజిమ్మె
చిమ్మితౌనని భీమసేనుండు దృఢముష్టిఁ దప్పించుకొమ్మని గుప్పెలొత్తు
లొమ్ముగ్రుద్దిన నింత సొమ్మసిల్లక మద్రభూభర్త చనుమరఁబొడిచెయార్చె
పొడుపువిడుపును గెంగేలియడఁపు గెడపు
నిడుపు గుఱుచల నడుపురా నడుపులెంచ
జడుపులెంచని తోఁడెటి. డుప్పమేటి
మాద్రియన్నయుఁ జెనఁగి రున్నిద్రపటిమ.

క॥ వడమఱిఁడి శల్యుసఁదొడిఁబడఁ। బుడిసిటిపట్టుగను బట్టి పుడమి వడఁకన్
బడవైచిన మెడనొడలన్ । గుడిగొను దుష్మతఁడు తుడుచుకొనుచుం జనియెన్.

ఉ॥ భార్గవుఁడుం గిరీటియును భర్గుఁడె కాకల భానుసూనుతో
మార్గణమేయుచోట మతిమానుసులే బలిభీమసేనుఁడున్
దోర్గతశౌరుఁడొక్కరుఁడె తూలిపెనంగఁగ శల్యుతోడ వీ
రార్గతి మించిరెవ్వరొకొ యంచు సుయోధనముఖ్యులాడఁగన్.

శా॥ అన్యావార్గ్యములైన కార్యములు చేయంబూని పాంచాలరా
ట్కన్యారత్నముఁ బత్నిగాఁగొనిరొ లత్య్యంబేసి యీభూసురుం
డన్యార్థంబులు మానిపొండనుచుఁ గంసారాతి వారింప రా
జన్యానీకము లంతట న్నిజనివాసక్షోణి చేరందగన్.

?॥ అట్టిహరిపట్టి కోలం। దొట్టిన యంత్రంబుపడిన దొరలాత్మధరల్
మెట్టిరి పుణ్యము చెల్లిన। పట్టుననుడురాజి పుడమిఁబడిన కడంకన్.

॥ అక్కమక్కర పదిలమోయమ్మకమ్మ [illegible] గవదకట్టిలతగట్టు
బొట్టిజతనంబు ననుజుకఁ బెట్టుకొమ్ము [illegible] నడిచిరి చేడెల్లె.

మ॥ వనజాక్షీకుచభుర్ష హర్షరస [illegible] రాం
చన భూషాహృతి గూఢసంచర [illegible] బశ్వభి
స్వనదన్యోన్య తనూపగూహనవలత్సంస్కార సమ్మిశ్రమ
జ్జన సమ్మర్దము మర్దళాద్యసిన దాస్పష్టోక్త మిష్టార్థమే.

శా॥ ఈపాళెబున సిల్లమింతయన మీ రేవైష్ణవుల్ నేఁటికిన్
గాపాడాములు తత్త్వవాదు లదయుల్ పాపాస్వయంపాకమే
లాపల్లెం గలదన్న మందరుబుధుల్ యజ్వల్ విధూతక్షుధన్
జేజేపేరెద మూఁకంచుఁ బ్రజజాతిన్ విచ్చు మొగ్గైవడిన్.

చ॥ విభవము లెల్లఁ జూచితిమి వేడుకదీఱ దిగంతరాగత
ప్రభుకరంబుఁ గాంచితిమి బత్తెము చెల్లెను గుట్టుతోడ నేఁ
డభిమత మాత్మదేశముల కందఱ మేగుటయంచు భూసురుల్
రభస లసద్గతిం దమపురంబులు చేరఁగవచ్చి రంతటన్.

ఉ॥ తెచ్చిన చద్దికూళ్ళతిని తిత్తులబియ్యము గార్చి కాసులన్
వెచ్చమొనర్చి వక్కలును వీడెము చేసియుఁ గోకమాసియున్
వెచ్చనినీళ్ళవాసి పొదివేసియు జానపదోచ్చయంబు ను
వ్వచ్చిన యుబ్బుతోఁ దిరిగివచ్చె హుటాహుటి నూళ్ళు చేరఁగన్.

క॥ ఆక్షణమునఁ జనిరల బు|భుక్షితనూభవులు ద్రుపదపుత్రీమణితా
క్షిక్షాశన దీక్షాదళ|నక్షమ నిజభాగ్యలక్ష్మి నావెనుదగులన్.

శా॥ కావేరీసరిదంతరాళ పులినక్ష్మామధ్య విధ్యంతరా
ధ్యావాసానత కృత్తివాస కృపణార్తత్రాణ లోలాను కం
పావాలా తపనీయచేల రవిచంద్రాక్షాలయాలంకృతే
క్షావక్షా సరసీరుహాక్ష గజరక్షాదక్ష దీక్షానిధీ.

క॥ ధైవతకులకటీరవ| ధైవతగాంధారతాన తతగానకళా
కోవిదవైరించని నా|నావైపంచి ప్రపంచనమిత శ్రవణా.

పృథ్వి॥ జటీకృతపటీపతి స్వమృదుసాదపాదచ్ఛటా
పటీకృతఘటీ కుచద్వితయ గోపకన్యాఘటా
ఘటీకృతఘటీకవత్పతి విధాతృసంధ్యానటా
నటీకృతపటీరజిన్మధు బిభేదకీర్త్యుద్భటా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వర
సమాగత సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వ
భౌమపౌత్ర రామలింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి ప్రణీ
తంబైన పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

పాంచాలీపరిణయము.

తృతీయాశ్వాసము.

క॥ శ్రీరమణీ హీరమణీ । హారమణీయాగ్రనఖర హరితకపోలా
హారేతర హారిచేలా । శ్రీరంగవిమానశయన శీతలనయనా.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

మ॥ తులసీమృత్తిలకన్ విశుద్ధదశనన్ దోరంగుళీ కాశికా
స్థలముద్రాంకిత తామ్రముద్రికఁ బ్రభాతస్నాతఁ బశ్చాల్లగ
త్ఫలితశ్యామశిఖన్ బురాతన పరితక్షౌమ లంబశ్రవ
శ్చలవర్ష్మవ్రతతంతుఁ గుంతిఁగని వాంఛన్ మ్రొక్కిరంతన్ సుతుల్.

వ॥ మ్రొక్కి యక్క యొక్క భిక్షంబుఁ దెచ్చితిమనఁ దత్క్షణమ దక్షిణదిగ్రక్షతనయా
ప్రక్షోణి రాణించు నప్పద్మదళాక్షి మీరేవురు నుపయోగింపుండని పుండ్రేక్షు
ధర్మసామ్రాజ్యలక్ష్మి నాఁబఱ్చు మత్కృతి నీక్షింపందగిన యరవిందాక్షిం గటాక్షించి
ధర్మభీతయై మాత ధర్మతనూజాతున కిట్లనియె.

శా॥ కంటే కన్యక యా వెఱుంగక యభిక్షం బేవురం బంచుకొం
టంటి న్నా పలుకింత తప్పక మదీయాజ్ఞన్ విడంజాల రి
ట్లుంటే నన్ ధరనవ్వు నన్న యమజుం డయ్యర్జునుం జూచి కై
కొంటో ప్పన్ సతిఁ దెచ్చు నీక నుటయున్ గోత్రారిజుం డిట్లనున్.

క॥ కొండిక వారికిఁ బెద్ద లు । టుండఁగ సతిఁ బెండ్లియాడు టుచితమె మీరే
కొం డిఁకఁదటియను మతమిది । యొండొక పలుకేల యనుచు నుండెడు వేళన్.

ఉ॥ అండజరాజయాన వదనాబ్జము పైఁ గుచకుంభపాళిపైఁ
గండతలంబుపై వెడఁదకన్నులపైఁ గబరీభరంబుపైఁ
బాండుతనూజపంచక మపారకృపారస మానసంబు దృ
క్కాండము వంచెఁ గంజభవు కట్టడ దప్పునె యెట్టివారికిన్.

గీ॥ అటుల చపలాక్షిపై మోహమై నుగురికి । నేకమగు చెంచి మనమిందఱిందుముఖివ
రింత మిది వ్యాసునానతి యుంతెయనుచు । నన్నతమ్ములతో నాడున వసరమున.

క॥ ముసలాయుధకరుఁడును మరి । కిసలాయుధగురుఁడు వచ్చి కృపఁగనిరి సమి
ద్వ్యసనాభ్యసనారిజన । శ్వసనగ్రసనద్విరసన సమభుజు యమజున్.

గీ॥ కనిరెదు తెంగించుకొని ధర్మతనయునకును । గుంతికిని మ్రొక్కి భీమఫల్గునులఁ గౌఁగి
లించి మాద్రికొమాళ్ళ దీవించియున్న । రామకృష్ణులతో ధర్మరాజు పలికె.

క. కోశలమామకు బాడబగూఢవేష। భాషణాలంకృతుల మమ్ముఁ బాండవేయు
లగుట యేరీతిఁ దెలిసితి రన్న నగుచు। ధర్మసూతికి నందనందనుఁడు పలికె.

చ. క్షత్రియతేజము తెలియఁజాలరె ధీనిధులైనవారు భూ
మిత్రిదశాకృతుల్ గుణులె మీగుణము తేయులె తెల్పఁజాలెదిన్
ధాత్రిఁ బ్రభూమరేఖలు ధనంజయుఁ జూపవె యీ ధనంజయు
క్షాత్రమె తెలుచేసెననఁగా యమసూనుఁడు హర్షితాత్ముఁడై.

మ. కరటిం గాంచిన తండ్రివీవ ధృవు రక్షారాహితిక్షీణున
కుచేలుఁ గాఁ బట్టముగట్టినట్టి యజహాత్కారుణ్యపాథోధి వీ
వరిపూర్ణస్వరణార్థికిచ్చు దొరవీవా నాఁటికే నేఁడు నీ
కురుచస్యందను నందనందను ఘనుం గంటింగదా మాధవా.

క. ద్వారక యెక్కడ ప్రపఘుని। యూరెక్కడ యూరిలోన నొకకడఁ గుం
కారాగారం బెక్కడ। యీరరుదెంచుటకు భాగ్యమేమందు హరీ.

సీ. కడుఁజిక్కి యెక్కఁడెక్కడమొ ఆ పెట్టునోయని యక్కడిదెకదా హాళినీకు
పట్టి యెవ్వఁడు బంటుఁగట్టి కొట్టించునోయని యక్కడిదెకదా కనికరంబు
రిప్పుఁడైనను విపత్తులెపు డడ్డపడునో కోయని యక్కడిదెకదా యాదరంబు
తలిదండ్రిప్రాపులో దాసుఁడెంత చెలులనో యని యక్కడిదెకదా యమితకరుణ
తనుల తాయాసమెంచెదో తనువు దాఁచు
కొనెదొ యీగికిఁగొంకెదొ కొసరసిడెనొ
కొలుచ గొలిచిన మది నమ్మికొన్న నిన్నె
యన్యులందలంతురే రక్ష కంబుజాక్ష.

క॥ మాతండ్రిగుణు తెలుంగుదు। మాతల్లి పితండ్రివైన మాధవమాకున్
భ్రాతవు నేతవు హితసం। ధాతవు గద యాదవాభ్యుదయకర హృదయా.

వ॥ అని యని వారితో దితఖనిరై కని యాతండు కొనియాడిన,

సీ॥ లక్కులుచెంత నొక్కింత మొక్కవోక। పెక్కసప్రుఁగౌరవుల నెల్ల లెక్కగొనక
కన్యఁగైకొంటి రిక మేలుగలుగునను చు। నతని నూరార్చి సబలుఁడై యరిగె శౌరి.

ఉ. అంతట నందనుం బిలిచి యాద్రుపదుండు కుమారిఁ గొన్నవాఁ
డెంతటివాఁడొ పేరు కులమెయ్యది యో నెలవెద్దియొక్కొ యా
వింతయుఁ గాంచిరమ్మనుచు వేడ్కను పంపినఁ గుంభకార గే
హాంతముఁ జేరి వేఁడెలిసి యాతఁడు గ్రమ్మఱి తండ్రికిట్లనెన్.

శా॥ వారయ్యెద్దలుఁ గృష్ణఁ గూడి ఘటకృద్వాసాప్తులై యొక్క వృ
ద్ధాగత్నంబునకుం బ్రణామమిడి రంగన్ భూసురశ్రేణికిన్
గోరాంతగుండనుపం జతుర్ద్విజులు భిక్షుం జొత్తితే నేర్గుఁ గన్
దారెల్లన్ భుజియించి కూర్కి యటన్ దర్భాజినశ్రాంతులై.
క॥ గోత్రామరులో క్షత్రియపుత్రులొ కావలయు నల్ల భూసురవేషుల్
ధాత్రీశ యితరజాతి చరిత్రులుగా రుక్తిరూపరేఖలు చూడన్.
సీ॥ ఇప్పపూరాజనాలితమెచ్చని మచ్చకంటికా బిత్తాలవంటకంబు
పళ్ళెరంబిడులోనె పాకుపత్యము చేయు కలికి కాయుండటి కడలుకుడుపు
చెంగల్వవిరిశయ్య నంగమొత్తుటకులుక బిబ్బోకరాశి కాదబ్బపాన్ప
మణులయొడ్డాణం బమర్చిన బరువెన్ను కన్నె కాయార్వుల కాళ్ళమోపు
చాపురే విధియంచేయువడని కాపురము విలోకించి పాంచాలి ప్రాపుగాంచి
సంచలించెను మామకస్వాంతవీధి। చెలువభాగ్యంబు దేవరచిత్తమధిప.
శా॥ అంచుంబల్కఁ బురోహితుంబిలిచి జాత్యాదుల్ విచారించి ర
మ్మంచుంబల్కిన ధర్మజుంగని యతం డాశ్చర్యచర్యల్ తనీ
యాంచద్రూప మెఱింగివచ్చి ద్రుపదక్ష్మాధ్యక్షుతోఁ జెప్పినన్
బంచద్ఘోట రథంబు లేర్పఱచి ధృష్టద్యుమ్నుఁ దోడ్తెమ్మనన్.
ఉ॥ ఆతఁడు తీవ్రయత్నమున నచ్చటికేగి పరేతరాట్తనూ
జాతుఁ గాంచి యానృపుఁడొసంగు సపర్యలకుబ్బి పార్షద
క్ష్మాతలనేత రమ్మనిన చందముఁ జెప్పిన మాతృభామినీ
భ్రాతృపరీతుఁడై నగరిపజ్జకువచ్చె రథాధిరూఢుఁడై.
మ॥ అలఘుప్రాస శరాసధారుల యుగవ్యాయామ బాహాయుగా
ర్గళులన్ లోహకవాటగాఢతర వక్షఃపీఠులై శాల్యని
ర్మలరేఖాఘనులన్ ఘనాంగ సుషమామార్తాండులం బాండవే
యులఁ బాంచాలుఁడు చూచి బాహుజులెయం చూహించె నేతేరఁగన్.
చనుదెంచి యిటులు కుంతీతనయులు తనయొద్ద రాజతనుజోచిత పీ
ఠిని నిశ్శంకతఁ గూర్చుండినవారికి ద్రుపదుఁడిట్లనియెఁ బ్రియమెసఁగన్.
శా॥ అయ్యా మీరలు బాడబాగ్రణులో బాహుజన్ములో ద్రౌపదిన్
దివ్యంబొడి వరింపఁగా వసుధకేతేఁ జూచు నాదిత్యులో
మీయూరుం గులగోత్రముల్ తెలియ కీమీనాక్షి నుద్వాహమేఁ
జేయంజాలనటన్నఁ బాండుతనయ జ్యేష్ఠుండు తానిట్లనున్.

తృతీయాశ్వాసము.

అయ్యా మఱి కుంతి ధర్మజుఁడనే నితఁడగ్ని సుహృత్తనూభవుం
డియ్యన యింద్రసూనుఁడలయిద్దఱు మాద్రికొమాళ్ళు మున్నమా
యయ్యను పాండురాజనఁగ నారసినాఁడవె యిప్పుమాకతల్
వియ్యములియ్యకొనా పనిలేదొ తలంపుఁడుమాటలేటికిన్.

అని పలికినఁ జెవులకు సుధ। గని చినికిన యట్టులైనఁ గాంపిల్యవిభుం
డనుమోదలహరి విహరిం।చెను హరిహరియనుచు వారిసేమము గనుచున్.

అక్కయిబుదక్క నొక్కరుఁ। జిక్కక యిక్కుంతితోడఁ జేరితి రేటుల్
నెక్కనకని ధర్మజుచే। నక్కథవిని నిందచేసె నక్కురురాజున్.

పూజాదనతఁడు సైరిభ। వాజి వజీరుని తనూజునగ్నిత్తెజున్
బూజించి కొన్నినాళ్ళకు। రాజన్యులు కొలువ ధర్మరాజునకనియెన్.

శ్రీఖండజనందనుఁడి। రేఖాఖనికన్యకాబ్జరేఖానిటలా
రేఖాశిఖామణికిఁ బతి। యైఖేదంబుడఁచె మోదమలరియెపొగడన్.

చామరము। స్వయంవరానులబ్ధలబ్ధవర్ణవర్ణనీయను
త్రిప్రియాత్మజాత నర్జునుండు పెండ్లియాడునాఁడనన్
వయోధికుండనేను వాయునందనుండటుండఁగా
నయుక్తమింద్రభూవివాహమంచుధర్మరాజనన్.

తన ద్రుపదుఁడగ్రజులు మీరలైనఁ బెండ్లి
యాడుఁడన నేవురమును గల్యాణమాడు
మత్తలోదరి మాతృవాక్యంబు కులగు
మార్తియును నిట్టిది దెమాకు నుచితమనిన.

బహుభార్యలొక్కరునికి। సహజంబగుఁ బెక్కుమగలు [illegible]
విహితంబగునా యదియే। మహిలో లేదనుచు ద్రుపదమహి[illegible]
పలికి లౌకిక వైదికప్రకట ధర్మ। తత్వవిదుఁడవు ధర్మ[illegible]
సీనుడువుతప్పదెల్లి యీవేనుఁగుంతి। యును విచారింతమని [illegible]

ప్రాద్యుమ్ముఁడుకొమార్తె పురిటింటిపసిబిడ్డ భరతాన్వయప్ర[illegible]
పాపిఁగబ్బపుంబల్కుబడి చిక్కుదీర్పరిగాయడాదిపురా[illegible]
రాచబాపన చివ్వరవ్వముమ్మనుమండు శుకయోగి వర[illegible]
తొలుకాలు మొగులు క్రొందళుకు మేనిమిటారి యటిపిసెంగ[illegible]
కేలుకెందమ్మి దండంపుఁగోలవాఁడు
నములకటిబద్ధపట్టుకృష్ణపర్మనిర్మ

లాంబర పరాయణుఁడు బాదరాయణుండు
కరుణఁజనుదెంచెఁ బాండవాగ్రజునికడకు.

గీ॥ ఇట్లుచనుదెంచు మునికెదురేగిమ్రొక్కి। ధర్మతనయాదులర్ఘ్యపాద్యంబులిచ్చి
రత్నపీఠిక నిలుపువారలను గుశల। మరసియున్నంత ద్రుపదుఁట్లనియెమునికి.

చ॥ పలుకుశిలాక్షరం బుచితభాషణుఁ డీయమనందనుండు నేఁ
డిలసతి నేవురుం బరిణయించెదమంచువచించె ముజ్జగం
బుల నడవళ్ళెఱుంగుదురు ప్రోడలు మీరిటువంటివర్తనం
బిలఁ గలదేని తెల్పుఁడన నిట్లను ధర్మజుఁడందఱున్వినన్.

క॥ నగవునకుంగలనైనం। దగులునె మామకరసజ్ఞఁదప్పంబలుకుల్
తగవిదిమూకేగురకుం। జిగురాకుంబోడిఁ బెండ్లిచేయుటయొప్పున్.

క॥ మును గౌతమఋషికన్యక। తనదు తపోగతివరించెఁ దగ నేడ్గురన
ట్లనె దాక్షాయణియను ముని। తనుభవతా భార్యయయ్యె దశపురుషులకున్.

క॥ గురువులలో జనయిత్రియె। పరమంబగు గురువు జననిభాషణమె నిజం
బరయ వృథసేయరాదన। ననవరునకు ననియె ద్రుపదనందనుఁడంతన్.

శా॥ సత్యముగాఁగ ధర్మమువిచారముచేయ నశక్యమేరికిన్
నిత్యవిధిజ్ఞుఁడార్యగణనీయుఁడవుగానఁ ద్రిలోకవంద్యుఁడీ
సాత్యవతేయుఁడీయన వచస్స్థితివంక శుభంబటన్న నా
వ్రత్యవతంస మాద్రుపదగాణ్మణి కిట్లను నప్పుడొప్పుగన్.

ఉ॥ కుంతియు నేలతప్పఁబలుకున్ యమనందనువాక్యమేల యొ
క్కింతయుఁజల్కునా జగతి నిద్ధతిసిద్ధియు దేవతావరం
బింతెకుమారి నేవురకు నిమ్ముది దైవకృతంబటంచు నే
కాంతగృహంబుచేరి యితిహాసము చెప్పఁదొడంగె నత్తఱిన్.

గీ॥ తొల్లి నాలాయనియనంగ దొరయునింద్ర। సేనసతియస్థిచర్మావశిష్టకష్ట
తనునిఁబతిఁగుష్ఠరోగి మౌద్గల్యువృద్ధుఁ। దగభజించుఁ దదుచ్ఛిష్టమొగిభుజించు.

గీ॥ అంతనొకనాఁడు నిర్మలస్వాంతమౌని। మౌళిభుజియింపఁ బాత్రలో వ్రేలుదునిసి
పడినమది నీసడించక కడకుఁదిగిచి। వైచి భుజియించె నప్పతివ్రతలతల్లి.

క॥ భుజియింపఁగఁ గనుఁగొని ముని। నిజభక్తికిమెచ్చి యెద్దినీకిష్టంబో
గజగామినియిచ్చెదఁగొ।మ్మన్న జగమ్మన్న నుతింపనన్నముద్దియపలికెన్.

గీ॥ నాథ నీయందు భోగేచ్ఛ నాకుఁగలదు। హేయరూపాకృతులు మాని కిత్తుచాఁ
రూపసంపద సొంపుదారొక్కనఁగఁ గోర్కి। దీర్పుకందర్పకేళి నీనేర్పుకలిమి.

మ॥ పరమానందకరంబధః కృతపరబ్రహ్మాం బసారీకృతా
జరసప్రాట్పద మాహృతద్రవిణ చంచల్లాభలోభంబు శం
కరవాచ్యాన్యము సర్వసమ్మతమనేకప్రాపితానీకమా
పరతం బెవ్వరి కెట్టిఁ జేయదదియే సుమిష్టమాత్మేశ్వరా.

క॥ హృదయేశు నిండు కౌఁగిట। వదలని మదవతికి వయసు వ్రాలమరతిరా
ట్పదనంబు లేని ముదితయ। ముదియుట యెంతయ్యు సకలమునికులతిలకా.

ఉ॥ గద్దరి చేత నేత యిడు గళ్ళ నఖాంకము నాభినామముల్
నిద్దపు మోవి కెంపు జిగినిచ్చలపుం గుతికంటు కెంపు సొం
పద్దము చూచి చొక్కు ముకురానన భాగ్యమె భాగ్యము క్కడన్
ముద్దియ పాన్పుపై నవలి మోమిడి త్రెళ్ళుట లేటి భాగ్యముల్.

గీ॥ అనవసిమ్ముని నాలాయని। కనువగునని యేను రూపులంది సహస్రాం
శుని తెరుపయింజని చని। వినువాఁ కం గ్రుంకి మేరువిహరణరతుఁడై.

సీ॥ ఒకనాఁడు క్రీడించు శకునేడు దిత చారుతర సుమేరున మేరు తరుతటముల
నొకప్రౌద్ధరతి సల్పు సకలద్రుమచ్ఛాయ మలయాద్రి వలయాద్రి మహితగుహల
నొకవేళ విహరించు సికతాలయోత్తాల హిమశైల సుమసాలసముదయముల
నొకప్రొఁటు సుఖియించు శుకఘోటుబలచూతకులనీత కలధౌత కుధరతటుల
నటులతర గంధమందరాచల పటీర।
కుటజ విటపిచ్ఛటాకుంజ కుటిలనిటుల
జటిలనిటులాంబకుఁడు నటత్కుటిల చికుర
ముకురముఖిఁ గామ సంగ్రామమునఁ గరంచె.

గీ॥ గహనబహుమహీధర గుహాకటకకటుతటుల। నిటులమౌద్గల్యమౌని యయ్యింద్రసేనఁ
గూడికొని పెక్కువేలేండ్లు క్రీడసలిపి। యంత సంతుష్టుఁడగుచు బ్రహ్మత్వమొందె.

క॥ పతియేగినతతి గ్రాఁగిన। సతి రేఁగిన వలపుతోడ జాటిన ప్రీడన్
బతియోగము రతిభోగము। హితరాగము లేనిదాని కిట్లనివగచున్.

శా॥ మౌద్గల్యానత వాలఖిల్యనుత నైర్మల్యా యహల్యాధరాం।
చద్గల్యాకృతి దానదక్షతరవాక్సత్యాంఘ్రిసేవారతా
త్వద్గాఢాపఘనోపగూహన కళాదర్పానుకూలన్ నిశా
క్షిద్ఘాంకూత్కారముద్గర ప్రహరణచ్ఛిన్నాంగఁ గావింతురే.

వ॥ పసఁటింబాసిన వాని మోముఁగను నవ్వా పాత్ముఁడు స్వేసవిన్
మిడిమధ్యాహ్నము పైనమైకదలు వానినిన్నిన్న మంచుండొక

ప్పుడు రామస్మరణంబు చేయనియసభ్యుండున్నచోనున్న య
జ్ఞుఁడుఁ గన్పడఁడాత్మదృష్టికనవా సన్మౌని సంక్రందనా.

చ॥ చందురుఁడంత నీమొగము చందమువాఁడని లోకులాడుటల్
విందుముగాని చూచుటయు లేదెటువంటిదొయాస మాని సం
క్రందన డెందమాపక మొకంబొకయించుకయెత్తి నేఁడురా
కేందునిఁ జూడఁగావలసె నెట్టిది కన్గొననున్న దానన్.

ఉ॥ వింతకవుంగిలింతల నవీన గళధ్వని యెచ్చరింతలన్
దంతనఖక్షతంబుల నితాంత కచాకచి పైరుచిన్ శచీ
కాంతవనీనిశాంత శశికాంత శిలాతల కంతుకేళిగ
ల్గింతలు గొల్పు నాఁటితగులే మనసయ్యెడు నేమిసేయుదున్.

క॥ ఉపవసిమునివై శమివై। తపసివినై యనికిఁగనితో తాపసలోక
ద్వీపమాయని కృపమాయని। జపిరాయని వెదకి మదనశరబాధితయై.

ఉ॥ ఇంచుకతీపువింటికుదయించఁగఁజేసి గుణంబుచేతఁ బా
టించిలకోరి వాసనగడించి పటూనికి తెక్కచాలు గ
ల్గించితినం చయోసుదతికిన్ మదిలేని భయవ్యథల్ సము
ద్భంచెను కన్నవారలకు రెండుదలంతురె భావసంభవా.

ఉ॥ కేవలనిష్ఠునప్రథన కేళిమెయింబురుషాగ్రగణ్యులం
గావక నొంపఁగావలయుఁగాక యకారణవైర మబ్జరే
ఖావరకంతులన్ దలిరుఁగత్తులఁ గుత్తుకఁగోసి నెత్తురుల్
దాగివెడువాఁడపీవు నొకరట్టడిబంటువె సూనసాయకా.

క॥ గాంగేయాంగులవిలుపిఁ। కంగొని తెరవాటు గొట్టఁగాఁ గఁదనేఁడో
యంగభవభువనమున నొక। భంగిఁ దొరవైతివీవు ప్రద్యుమ్నుఁడవై.

క॥ ఉడుపతి హిమఘృణి చేబలెఁ। దడిపాగ్రితన్ గొంతుగోయు తగవెటిఁగితివో
కడుమెత్తని తలిరాకులఁ। బడఁతులమెడగోసెదీవు బాపురె మదనా.

క॥ రూపైతె పెటులనోయి ని।శాపతి దోషాకరుఁడవు జైవాతృకతన్
బాపీ[illegible]రాయువను నా। లాపముల్ నిజములయ్యె లలనామణికిన్.

క॥ సోముఁడనంధకవైరి న।హా మృగలాంఛనుఁడనని యు నంభోజముఖీ
స్తోమము పై[illegible]యకాలో। [illegible]డ్డామత[illegible]గనిపించెదీవు ధవళమయూఖా.

గీ॥ విషముగ్రక్కంగఁ జూచెదవేసిశిఖి। నీభుజంగుండనంచునో నీరజారి
యైనహరివాదుగాక నీయాటలీడ। నగునె యండజరాజ యానాంగణమున.

క॥ కేటిం దాచుకొనవా ము।న్నీట నుండియాడలేదా నిను ద్విజరాజం
జేసితిఁ బలుకఁగ గోకా। ఖేటక పాటవ కిరాటకేసరివి శశీ.

శా॥ సాయంసంధ్యకు రావొకప్పుడది నష్టంబైన మధ్యాహ్న సం
ధ్యాయోగంబు కొకయింత లేదెకద ప్రాతస్సంధ్యకుఁ సింధువుక్
డాయంబోయి మునింగి బైటఁ గనుపట్టంగాన మేమీ తమీ
నాయూష న్నియమంబులేమ ద్విజరాజత్వంబు నీకర్హమే.

సీ॥ కామికల్యాణహరుఁడు చక్రద్విజాప। హరుఁడు గురుతల్పగుఁడు సురాహారకర్త
మఘసహితానుగుఁడని నిన్ను మనుజులాడి।కొనరె పంచమహాపాతకుఁడవు చంద్ర.

శా॥ గాటంపుం జనుదోయి నాభికుహరీక్రమోరువుల్ నీకయో
పాటీరాగమొ పంకజాకరమొ రంభాకేళి కాంతారమో
తాటంకి న్యభిరామ గాత్రములపై ధాటీసమాటీకముల్
పాటింపందగవానె మందపవనా పాటల్యటజ్జీవనా.

ఉత్సాహ॥ కోకనదమృగీలలామ కోటికాసమీరమా
ప్రేమ మడఁచనిమ్ము కలువ తేనెచా సమీరమా
నీకుఁ గొమ్మయంగమింతె నిత్యవాస మీరమా
మాకు విన్నవించనేల మలయగిరి సమీరమా.

వ॥ అనుచు రతిభోగములఁ దృప్తిగనక తన శరీరమంతట రోసి పరిత్యజించి కాశిరాజను ఋషికిఁ జక్కఁగ జనించె। పెక్కువర్షంబు లయ్యెంటఁ బెరుగుచుండె.

ఉ॥ చక్కఁదనంబు రోసి వనిచక్కటికిం జని కంజపత్ర యా
రిక్కలరాయనిం దలధరించిన వేల్పుగురించి నిష్ఠ పెం
పెక్కఁ దపంబుచేయ యమహోతి మదాప్త సురేశ్వరాశ్వినుల్
చొక్కి నిజాంశజప్రమద సుమ్మనిరంత భవాంతరాప్తికై.

మ॥ ఒకకాలంబు జటానిలాశనముచే నొండొక్కకాలంబు దా
నాక పాదాంబురుహంబు నిక్కడలతో నొక్కొక్కకాలంబు పం
చకృశాన్వంతర భాగసంస్థితులతోఁ జంద్రాననానాళి నా
త్రిక మత్యుగ్ర తపంబుచేసె జనతాకీర్తుల్ ప్రవర్తిల్లఁగన్.

సీ॥ చేరాచ గేదంగి రేకుక్రొవ్వెదత్రోడ పెట్టుకన్ జేగురు బొట్టుతోడ
రవణంపు కెమ్ము ముత్తైపుకంటసరితోడ మెడకప్పుకస్తూరి బెడఁగుతోడ
తియ్యవిల్ దొర బూది తెలిగందపొడితోడ గాడ్పుఁదిండి పసిండికడెముతోడ
పులితోలు చిఱుతపప్పళి పచ్చడముతోడ మొనపుక్కడాకాలి మువ్వతోడ

కక్షపాలికతోడ మహోత్కకోరు। రూక్షతాదీక్షతోడఁ బద్మాక్షితోడ
వీక్షణీయుఁడగుచు నిటలాక్షుఁడబల। కక్షయక్షమకపుడు ప్రత్యక్షమయ్యె.

క॥ ఇటులు ప్రసన్నుండై ధూ।ర్జటి వేఁడుము వరమటన్న సతిపతిదానం
బిటు ఘటియింపు మటంచుం। బటువాచాప్రౌఢి నేనుమాఱులు పలికెన్.

క॥ పలికిన కలికిం గనుఁగొని। యళికాంబకుఁ డిట్టులనియె నైదుగురం భ
ర్తల వరియించెదు నిజ మో।జలజాక్షీ యింక నొక్కజన్మమునందున్.

వ॥ అనిన విని వినతయై వనిత యవనీతలంబున నొక్కసతికిఁ బెక్కండ్రు మగలగుట
యనుచితం బగుఁగావున నే నొల్లనన నల్లన గిరిజావల్లభుం డిట్లనియె నావచనం
బున నేవురు పురుషులందు ధర్మ మెడయకుండునట్లుగా వరంబిచ్చితి మెచ్చితి
సన్నుతాంగి యంగీకరించి యేవుర వరులందుఁ బ్రత్యేక రత్యనుభవంబును గామ
విభవంబును బతిశుశ్రూషా మనీషా విశేష కామభోగేచ్ఛా సౌభాగ్య భాగ్యంబుల
బ్రసాదింప వలయునన దానికోరినవరంబిచ్చి గంగాతరంగిణీ తీరంబుననున్న యా
ఖండలు నాయండకుం దోడ్కొనిరమ్మనిన నక్కోమలి యట్లకాకయని కోకిలవాణి
పినాకపాణికిం బ్రణమిల్లి యాక్షణంబ చని సహస్రాక్షుం గంగాక్షోణిం బరికించు
చుండె నట దండధరుండు నైమిసారణ్యంబున సత్రయాగంబు గావించుటంజే
మానవులు సుఖజీవులైన మహిమకు సహింపక శతమఖముఖ సంఘంబు చతుర్ముఖ
సమ్ముఖంబునకుం జని దేవామర్త్యు లమర్త్యులయిన మాకును వారికి నంతరం బెద్ది
యని తహతహపడిన దేవతలకుఁ బితామహుం డిట్లనియె జమునితేజంబును షి
తేజంబునుం జేరి యేవురు రాజులై జనించి వారయ్యంతకుచేతకు హేతువగుదురనిన
బురుహూత సహితంబుగా బృందారకబృందంబు మందాకినీతీరంబు చేరునప్పుడు
తత్తటినీమధ్యంబున నొక్క యణుమధ్యామణి మనస్తాపంబు నిలుపోప కయ్యవస
రంబున.

మ॥ కుధరానర్గళ వృష్టిపోలె వలిచన్నుబ్బన్ దృగంబుల్ వడన్
విధుబింబానన యేడ్చెఁ దత్తటవతీ వేల్లత్పయోజోల్లల
న్మధుపాన ప్రథమాన షట్చరణ నానారుఙ్క్రియా హంక్రియా
మధురేష్వాస గుణాంకగీతలహరీ మంద్రశ్రుతిప్రౌఢిమన్.

క॥ అన్నీలవేణి యేడ్చినఁ। గన్నీళ్లన్నియును గనకకమలములయ్యెన్
వన్నులు తామరలుంబలె। నున్నవనం గూడు బెట్టు లున్నయ్యలకున్.

క॥ అచ్చెలికన్నీళ్ళు సువ।ర్ణోచ్చ సరోజోచ్చయంబు లుదయించుటకున్
విచ్చలవిడి నచ్చెరుపడి। యచ్చేడియఁగని వియచ్చరాధిపుఁ డనియెన్.

తృతీయాశ్వాసము.

క. శ్రీలాలోలాయతేక్షణ! యీలాగున వచ్చుటేమి యెవ్వతె వనదీ
కూలకి నా తెఱఁ గెఱుఁగం బాలిక నా వెంట నింతఁ జను దెమ్మనియెన్.

వ. ఇట్లు రమ్మన నమ్మఘవుండు మగువ పిఱుందన చనిచని.

ఉ. సుందరిఁ గాంచె దిగ్రమణముఖ్యుఁడు వారుణవేషభాషణన్
మందరకంధరా కనకమందిర మధ్యవితర్ద్య మంద హా
సుందర నీలకంధర ధురంధర సింధురవైరి పీఠ వా
స్యందకళాకలాపు హృదయేశ్వరితోడను నెత్తమాడఁగన్.

క. కాంచి వరుణుండు కాఁగఁదలంచి పలికె వజ్రి నాబలంబెఱిఁగియు నీ
కాంచన పీఠికపై వర్తించి చలించవు నమస్కరించ వయారే.

ఉ. కన్నులువేయి చేయి గురుకైదువు వజ్రము రాజ్యమంటిమా
యన్నిటికెక్కుడక్కజపు టాజియుఁ గొండలతోడి దీగియున్
మన్నె సుపర్వశాఖి గజముం జవుదంతి సురల్ భటాలి నా
కన్నఁగలాఁడె యెక్కుఁడు మహాత్ముఁ డహంకృతి నీకు నర్హమే.

మ. అనినన్ రుద్రుఁడు రౌద్రవీక్షిత సహస్రాక్షుం న్నిరీక్షించి యొ
య్యన నెయ్యంబున నెత్తమాడఁగ మదీయ క్రీడ వారించె నీ
తనినోయుగ్మలి పట్టి తెమ్మనినఁ దత్కన్యా కరస్పర్శనం
బున ధాత్రింబడి చేష్టదక్కినను శంభుం డింద్రుతో నిట్లనున్.

వ. ఆఖండలా యఖండ లాఘవాలాపంబులం గోపంబుపుట్టించితి దిట్టవేని గట్టితనం
జేర్పడ నిప్పర్వతశిఖరంబుఁ బెరుకుమన్న మొదటియేలుకు నానతిం దా నతిత్వరిత
గతి శిఖరంబంటి మార్తాండ చండకిరణంబులు రెండువిధంబులై యుండుటం జేసి
యాత్మసమానుల నలువురం జూచి యేలాకో యిట్లేను నేనువిధంబులయితినం
చు నచ్చెరుపడియున్న వియచ్చరవరులం గాంచి పంచముఖుండు మనుజయోనిం బుట్టుం
డనిపంచె వారును వైవస్వతశ్వసన పాకశాసనాశ్వినులు తమకు సాధారవర్తులుగా
ధర్మజ భీమార్జున నకులసహదేవులనఁ బుట్టిరి మఱియుఁ జతుర్ముఖ ప్రార్థితుండైన
యచ్యుతు సితాసిత కచద్వయంబులు బలభద్రకృష్ణులై దేవతాహితార్థంబుద్భవించిరి
వారికి వాసుదేవుండు సహాయుండయ్యె నయ్యింద్రులకు నేకపత్నిగాఁ దపంబాచ
రించి శ్రీమూర్తియైన పాంచాలి హోమకుండంబునం బుట్టెనని చెప్పి నమ్మవేని
యిప్పుణ్యుల పూర్వకాయంబులు చూడుమని ముని దివ్యదృష్టి యిచ్చి చూపిన రమ
ణీయమణికుండల గండమండల నకాళితటఘటిత హాటక మకుటహరిదశ్వవైశ్వా
నర వర్ణవర్ణనీయ దేహుల నాజానుబాహుల ధీరుల నేవురను వారికిఁదగిన సౌంద

ర్య ధుర్యంబును నపూర్వతపంబు చేసిన యక్కన్య పూర్వదేహంబునం జూచి యద్భుతం బందియున్న యన్నరపతింగూర్చి యిట్టివిశేషంబులు తొల్లియుం గల్గు దైవాపేక్షితం బిది పాండవుల కేవురకుం బాణిగ్రహణంబు చేయింపుమని యెఱుం బఱిచి యుధిష్ఠిరసమీపంబునకు వచ్చి కృష్ణద్వైపాయనుం డిట్లనియె.

క॥ లోకోత్తరదినమిది రజనీకాంతుఁడు నేఁడు రోహిణీయుక్తుండై
మీ కనుకూలత నున్నాఁ। డాకన్యక వరుసఁ బెండ్లియాడుఁడు మీరల్.

క॥ అని యానతిచ్చి చనియెన్। మునిమౌళి పృథావధూతనూజ మనోజుల్
పనిఁబూనిరి పాంచాలీ। వనజాయతలోచనా వివాహోత్సుకులై.

శా॥ కావేరీ లహరీపరీత హిమరుక్ప్రాసార వాసాదరా
సావేరీ ముఖరాగ ఘాగ్ద్రుహిణ భూసంగీత భంగీగతా
కావేరిప్సిత పల్లవీసదృశ రంగద్వల్లవీ వల్లభా
భావేరీ భవదోంక్రియామయ సమభ్యంచ ద్వియానాంతరా.

క॥ సత్తీకృత పత్రీశ్వర। సుత్తీకృత జలధిదర్శ శోధకశయ్యా
సుప్తా సప్తప్రాకా। శాప్తాలయ హస్తకేసల యస్థితమలయా.

భుజంగప్రయాతము॥ తృణావర్తహారీ నదీభూవిహారీ
ఘృణావర్తనాప్తా శమీశానగోప్తా
ఫణానర్తనాల్పా శ్యభాషాగ్రతల్పా
ప్రణావర్త దాసాధిపధ్వాంతవాసా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరసమాగత సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌమ పౌత్ర రామలింగ భట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి ప్రణీతంబైన పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

పాంచాలీపరిణయము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీరంగనిలయపాణి మ। ణీరంగద్వలయ విశిఖనికృతోదన్వ
త్తారంగ విలయగుణ నట। నారంగన్మలయ సహ్యానగజానిలయా.

వ. అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుండిట్లనియె.

క. ఘనఫణిమణితోరణ ఘృణి। కనకాంబర కాయమానగిరిపత్త్రములన్
మునుపంటి పురముగాదిది। యనిపించినపార్షదాలయము గనిపించెన్.

చ. చిగురుల తోరణంబులును జీలుగుబువ్వ లనంటికంబముల్
పగడపుగుచ్చు లద్దములు బంగరుత్రాటతదుకూలజాలముల్
మొగలివిరుల్ సరుల్ సవరముల్ ధ్వజముల్ గజనిమ్మపండ్లు నే
వగ నగరీగృహంబు లడరున్ రథముల్ కయిసేయుకైవడిన్.

ఉ. మేరులశీరులాకురుజు మీదమలం జెక్కిన చెక్కియంబులా
గారుడరత్నతోరణ ధగద్ధగలా తెలిగచ్చుమచ్చు లా
చేరిమిటారి కత్తియలు పెట్టిన ముత్తెపు ముగ్గుసిగ్గు లా
యారతినాతిత్రాటత పసులంగడి ముంగిళులాపురంబునన్.

క. పట్టుంజల్లియు సవరము। కట్టాణిమెఱుంగు ముత్తికపుందోరణము
పట్టునc దెలిప్రట్టము మే। ల్కట్టాకటిం బట్టణమునc గనమెట్టె నెనన్.

క. చెంగావి కట్టుగట్టని। ముంగిలి ముత్తెంపు ముగ్గుముంపనికొమరుల్
బంగరు చిత్తరువెత్తని। యంగణముం గాన మెందు నప్పురమందున్.

సీ. గ్రామీణ ఘటమాన కటకాయమానంబు దర్వీముఖాకృతి తత్త్వవృత్తిన
భిత్తికాలంక్రియా భృత్యభృన్నిశ్రేణి భస్త్రికాజన గళత్వాంసుభాగ
నటమారజిక వధూనతినందదధికారి యార్తనిస్వనమాంసలాజనిమాన
ఘోషవద్గోధూమ మాషఘరట్టంబు బహులశర్కరతైలపక్వమునని
ఘస్రఘటికాఘటీతటి ఘటితరజని। లేఖన పురోహితాహ్వాన లీలగాఢ
ధావనాయాత యాతవదత్పదాతి। పెల్లుహొదచెల్లునప్పు డప్పట్టణమున

వ. అంతటనృపుc డంతఃపుర। కాంతలc గుంకుమహిమాంబు కస్తూరికా
వింత్రగ నలుంగులిడుcడని। కుంతీనందనులc బెండ్లికొడుకులc జేసెన్.

సీ. జోడుగcగూడి ప్రోడగమి చొక్కపడన్ ధవళంబు పైరవిం

బాడిని బాడిరిద్దఱుజపా కుసుమాధర లాధరాధినా
థోదుకళత్రనేత్ర యుగళోత్పలముల్వికసిల్ల వల్లకీ
గాడవరాళిపైరి కలకంఠగళోద్య దసర్గళధ్వనిన్.

మ॥ అలరుంబోఁడులుగూడి ధర్మజునకేవజ్జేక్షణాజాణవే
తలయంటం దగుదీవు భీమునితలం దైలంబిడన్నీవు పా
టలగంధీయిటురమ్ము క్రీడిశిరసంటన్ మీరు మాద్రీకుమా
రుల కభ్యంగముసేయుఁడంచు కయినేర్పుల్చూపి రేర్పాటుగన్.

మ॥ అలకల్ విప్పి చిటుక్కునం గొనరుడాయంగుక్కినంతం దలన్
గలయన్నూనియ వెట్టుటల్ వలయ నిక్కాణంబు రానంటుటల్
సొలయన్ దువ్వుటలుండఁగా నడుమనాసుభ్రూకర స్పర్శమే
కళయంటెండలయంటుటింతయు నెఱుంగంజాల రప్పాండవుల్.

చ॥ అటకలివెట్టె నొక్క కుటిలాలక నీలకచావతంసకం
బటకలితాంబువుల్ మణిమయంబగుతంబుగ వంచెనొర్తు దు
ప్పటమొక హాటకాంగి నునువాటపుఁ జెన్నెరులంటఁజుట్టె నం
తటఁ దడియొత్తె నొర్తు వనితామణియున్ శిఖవైచె వైఖరిన్.

క॥ వడివేలు వేఱ శిరసులు। గడిగి బెడంగయిరికుంతికాంచిన కొడుకుల్
వెడవింటి జోదు మెరవడిఁ। గడిగిన నారాచపంచకంబోయనఁగన్.

సీ॥ అరచుట్టు పైఁగట్టు నపరంజిరెట్టొపు నునుకట్టుఁగనివెన్నుఁడనుకరింప
తీరైన నెలవంకతిరుమణి హిమఘృణిచూచి యమ్మక్కని చొక్కిపడఁగ
సిగమీఁది విరవాది చేర్చుక్కపసగాంచి మరివసంతుఁడు కొంతమరులుకొనఁగ
సొమ్ముల యమరికల్ సారివీక్షించి కలవానిసుతుఁడింత కన్నువేయ
పాంచజన్య భుజప్రాణి పంచకంబు। త్యాగలేఖద్రుపంచకం బసమబాణ
బాణపంచక మున్నిద్ర భద్రవేది। పంచకరుచెంచెఁ బాండవపంచకంబు.

వ॥ ఆసమయంబున.

చ॥ నిటలతటిన్ శుభాక్షతలు నిల్పుచుదీవనలిచ్చి యిమ్మహా
కుటిలకచాశిరోమణికిఁ గొమ్మలు సంపెఁగ నూనెయంటరే
యటకలివెట్టరే జలకమార్చి వడిం దడియొత్తి చిక్కుదీ
ర్చుటలుఁ బసిండికుంచె నెరిసోగలుగన్పడ దిద్దరే నెరుల్.

ఉ॥ పాటలుపాడుచున్ గొనబు పాపటఁ దీటిపి కొప్పమర్చరే
పాటలగంధికిన్ నిటలపట్టికఁ గస్తురిబొట్టుఁబెట్టరే

కాటుకదీర్పరే యెరకగన్నుడఁ జెంధురుకావిగట్టరే
గాటపు గబ్బిగుబ్బ చనుకట్టులఁ జేర్పరె హారవల్లరుల్.

సీ॥ బాగాయెఁగా కెంపు పాపటబొట్టుతో గొనబుముత్తైపుఁగుచ్చు వనితనొసల
చెలువాయెఁగా జంట చెంగావిరవికతో సరులిచ్చు మకరికాస్తనభరంబు
రంగాయెఁగా రత్నగళసతోఁగావి చొక్కపుపావడమకూల కటితటంబు
నలువాయెఁగా రణన్మణినూపురములతో నపరంజి మట్టెలాషాంఘ్రియుగళి
యమ్మ యిమ్ముద్దుగుమ్మకే సొమ్ము కింత । నెమ్మి యీ నలంకరింపనీ నిలువు నూరు
బంకినటువలెనున్నదీ పాండుసూను । పంచకము భాగ్యమహాకార పడఁతులార.

మ॥ అను చోవృద్ధపురోహితుండొకఁడు డాయంబోయి మీపాటలం
దినెగుల్ దవ్వుచుఁ గొప్పఁజెట్టుచుఁ దుదిస్నిందించునీయంచు ము
ట్టనిసింగారము లేఁదె లగ్నమిదిగో డాసెన్ మహాగ్రుండు రా
జునయో నిన్ను నెఱుంగరా కదలుఁడంచుం బండ్లుగీటెన్ వడిన్.

చ॥ బిసరుహలోచనామణిని బెండిలితిన్నియఁ జేర్పమప్పటిన్
ముసుఁగొనరించుఁడీ నొసలిముంజెఱఁగించుకవంచిపట్టుఁడీ
బిసబిసఁబోక యొయ్యనడపింపుఁడమంగు మెఱుంగుమెట్టికల్
మసలికనెక్కఁ డెచ్చరిక మచ్చికనిల్పుఁడు భద్రపీఠికన్.

గీ॥ వెలఁది కదలారతికి నెంతవేగిరంబు । క్రొత్తముత్తైంబుల నివాళి యెత్తరాదె
గౌరికల్యాణమునకేమి కంతుఁ గన్నతల్లి ధవళంబు పాడరాదాలతాంగి.

గీ॥ వెలఁదివిపీడెంబు పసపెట్టవేళలేదె । ధవళమనుమన్న వదనాబ్జధవళమునను
నీవునీవంచు వొఁగమొగంబేలచూడ । సిగ్గుపడనేల మగవారి చెంతననుచు.

శా॥ నీకేవచ్చు సువాలయుంధవళ మింతీయల్లొనేరేళ్ళు గా
రీకల్యాణములంచు నింటికడ నేరీతిన్ విజృంభింతువే
వాకీవిచ్చటనంచు నిద్దఱుసతుల్ వాక్యోపవాక్యంబులన్
గాకై ముందలపట్లుకుం దొడఁగిరా కల్యాణవేదిస్థలిన్.

ఉ॥ అఘ్ఘుషలోచనల్ పలుకునప్పుడు విప్రులుహోమవేళ మీ
రోఘ్ఘులురండు తెండు సమిధోత్కరమీయవధాని బ్రహ్మయీ
యర్ఘ్ఘములోన యాపనసయన్న వశిష్ఠులుమీరు శ్రౌతమం
దఘ్ఘురెయంచుఁ బంచుకొనిరందఱు వేల్చుచు ద్రవ్యదక్షిణల్.

క॥ మిహిరాసిత గురుబుధకవి । మహికాంశుక రాహుకేతు మహిసుతులనుచున్
గ్రహియించెన్ ధనము నవ । గ్రహనెపమున విప్రరాజిరాజులచేతన్.

ఉ॥ మంగళసూత్రమంగ గరిమంగళలాగను సర్వమంగళా
పాంగ నటద్ఘృణాఖనికి నంగనకున్ గళసీమఁ గట్టిరా
ట్పుంగవచక్రవర్తి విధుపూర్ణముఖీకుచకుంభ పాతశా
తాంగ భవాసిభాసి నఖరాంకురముల్ గిలిగింతగొల్పఁగన్.

మ॥ కులుకుందోరపు గబ్బిగుబ్బ చనుముక్కుల్ నిక్కి చొక్కంపు కం
చుళి నొక్కింతవకావకల్ గొలుప మించుల్ గ్రమ్మదోర్మూల ని
ర్మలశోభల్ భుజభూషలం జికిలివోమం బొన్నమత్ప్రాంజలిం
దలఁబ్రాల్వోసెఁ దలోదరీమణి పృథాతాప్రాంధరాసూతికిన్.

గీ॥ ధన్యకన్యక ద్రుపదుండు ధారవోయ। ధర్మతనయుని వెనుక నాధౌమ్యుఁడంత
నింతిఁ బాణిగ్రహణము చేయించెనటుల। కడమ నల్గురిచే యథాక్రమముగాఁగ.

మ॥ ద్విపముల్ నూఱురథంబులట్లు హయముల్ వెయ్యేసి దాసీమణుల్
చపలాక్షుల్ పదివేవురుం గనకచంచన్మంచకాంచనన్మణీ
తపనీయాభరణంబు లెన్నియయినన్ ద్రవ్యం బపారంబుగాఁ
గృప నొక్కొక్కరికిన్ని సాక్షిగ నొసంగెన్ మామ యల్లుండ్రకున్.

మ॥ ఘన పాకాన్నము గన్నవారలకిడన్ గన్నారె రూకన్న నా
కును బోకన్న నొకన్న మున్నిటులు గోకొమ్మన్నచో టున్నదా
మన ప్రాకెన్న చెలంగెఁ గీర్తిలతికల్ పాకారిలోకంబు వెం
టనె ప్రాఁకెన్నయమెప్పనంచు నరులాడం జొచ్చి రిచ్ఛాగతిన్.

గీ॥ నాగవల్లి మించె నానామసీషి పున్నాగజెల్లి తేచ్ఛ బాగుదీర్చి
త్యాగమెల్లి యనుచుఁ దక్కువారలాసంగు। నాగవల్లి నూత్రమే గణింప.

~~గీ॥ ఏగుఁబెండ్లి~~ నాఁడహీనకాహళ శంఖ। పటహవాద్యపద్యబాణవిద్య
భోరుకలఁగె భూనభోభాగమారేయి। పట్టపగలు చేసెఁ బంజులెల్ల.

ఉ॥ విందులకెల్ల నేఁడిచట విందనినన్ సచివుల్ పురోహితుల్
గొందఱు బజ్జిపచ్చడులు గూరలు చారులు పిండివంట లె
ల్లం దగఁ దెచ్చిరైందవ శిలాకులతుందిల పాకమందిరా
ళింద బహిర్మహీ రచిత లేఖ మణీఖచితాగ్రవేదికన్.

క॥ వంటయొకించుక చేయుం।డంటల్వ్యానారా లేదో యచటిసువారం
బింటికలకంతు లాకగడె। యంటునె కాపించి రీశ్వరాయుతమునకున్.

మ॥ పిలువంబోయిన యంగజాలతరువుల్ బీరమ్మలున్ దొమ్మ లె
క్కుల పూఁతల్ గనిపింత దొత్తుబురుసాకుళ్ళాయ లందంపుఁ జే

పులగందంబొరచట్టుకుంకుములు కస్తురి హత్తి గేహోల్పభో
జులునై యొప్పిలభోజనంబులకు రాజుల్ వచ్చి రచ్చోటికిన్.

క॥ ఇంకన కరుదెంచిరి తల। కుందగు దోవతులు పట్టుకోకలు వెంటం
గొంపములుపిల్లలు జతగా। నాందోళికలంబురోహితామాత్యవరుల్.

మ॥ బుధతల్ పెద్దలు వీజనంబులును జెంబుల్ గొప్ప దొప్పాకులున్
నిడియందంబులచొప్పయీనెలొకయింతేప్రొద్దు పోకుండ నాఁ
గడు పీటల్వేలేఁ బెట్టరాదనుటలుం గన్పట్టఁగా నూరగా
మిడిబాపల్చనుదెంచరా ద్రుపదభూమీభర్త యిట్లేరఁగన్.

క॥ తెప్పలుగా దొప్పలుమరి। దొప్పలకుం దగినయాకు తుదినాకులకుం
జెప్పనగు పసిఁడిచెంబులు। నప్పార్థివుఁ డేర్పరించె నయ్యెడనెడకున్.

క॥ కడలేనివెడలుపెంతే। నిడివియు నగ్రముల తగులు నిగనిగలిగురుం
గడిమి గల యనఁటియాకుల। యెడఁ జూచినఁగడుపునిండదే భోక్తలకున్.

ఉ॥ ఇక్కడఁ గూరుచుండుటలకీరలె పెద్దలు లేచిరంపు మీ
రొక్కరు వంటశాలకడ యోగ్యము మీకది తేమకేమి యీ
ముక్కలి పీటమీదియది మూర్ఖుల చోటిటు మేలటంచు స
ద్వాక్కుల నక్కులాధికుల వైదికులందగు చోటనుంచినన్.

ఉ॥ వడ్డనఁజూపిరంత చెలువల్ తెలియోగిర మొల్వు పప్పు మెం
డొడ్డిన కూరగాయ ఘృతము క్కెర చక్కెర తేనెలడ్డువా
లిడ్డెన నానవాలు చలియించని తైరులు మారుమేరుపై
నిడ్డివలంపిరోయనఁగ నేస్తులకబ్బె సమస్తభాగ్యముల్.

క॥ చేతమెతుకంటకుండన్। శీతాభోగముల వారిచిన యోగిరమా
రా తుమ్మిపూల తెలుపా। హాతావియయారె వేఁడియని వేఁడిరొగిన్.

క॥ నేస్తులకుఁ బసిఁడిగిన్నెల। కస్తూరియనంగ నెంత కర్పూరంబే
శస్తమన వాసికెక్కిన। నిస్తులసద్యోఘృతంబు నెలఁతుకవంచెన్.

క॥ ధూర్తులు దిజొన్మరీచమ। వార్తకమటంచు మరీచవర్ణన గనుచున్
గీర్తించిరి తొడిమదాధి। గ్వార్తాకమ వృంతకమని వంకాయఁదగన్.

గీ॥ ఉప్పుపులుసుఁబట్టి యొక్కింతమిరియంబు। ముట్టితిరుగఁబోఁత చుట్టినట్టి
నేతవేఁచినట్టి నిడుపుఁ గాకరకాయ। వరుసనిడియె నొక్క వంటలక్క.

క॥ ఉడికినపిమ్మట మిరియము। పొడి చల్లముచల్లి యుద్దుపొడిరాలిచి నే
తిడి నెట్టిఁగ వేఁచిన చేఁ। పుడుఁగంద మిళిందవేణి పొంటుగనిడియెన్.

క॥ ఇడఁదగిన పులుసుకూరియును। గుదుఱుంగల వేఁడివేఁడి గుమ్మడితునకల్
బెడిదంపురసము గూడఁగఁ బడఁతుక వడ్డించెనొకతె బడలికదీఱన్.

క॥ ముట్టిన దెమ్మట్టిరుచియును। బట్టిన దేపట్టి ముల్లువడక పడంతుల్
గట్టి మిటారులు బంగరు। చట్టులవడ్డించ రెట్టి జగజెట్టులనన్.

ఉ॥ ఎందఱు బోనకత్తెలు మహిందలచూపరు మందయాన లా
యందెల మ్రోఁతలానగవులా పిలుఁదంటిన కీలుగంటు లా
కుందనపుం దనూలతల క్రొందళుకుం దొలుకారుమించు లా
యిందుకళాకలాపుఁ డొకయింతగనన్వడదాఁకి చొక్కఁడే.

శా॥ వక్కాణింపఁగరాని వీజనభస్వత్కాచయంత్రాంబుభృ
ద్దిక్కోలద్ఘట కోటి నింపుమణివేదీ వాలు కావాలతన్
మక్కాచెంబులఁ జల్లఁజేయ వడిగండ్లంబోలు సౌరభ్య స
మ్యక్కాద్వీపవతీజలంబు జనమాహా యంచుఁ ద్రావెందమిన్.

గీ॥ ఓర్పుగలవారలామీఁద దర్పితారి। యోర్పుగలవారు రాజకందర్పులార
యోర్పు గాపింపరాదె యీ యూర్పులకును। నేర్పుతోనంచుఁజంతులుతూర్పునక్

సీ॥ అమృతోష్ణపక్వతావ్యక్తంబు భుక్తంబుగ్రామాంతరాపణా గతము ఘృతము
పవమానసఖముఖా పాకంబుశాకంబు లసదామ్లలవణ నీరసము రసము
ప్రోద్ధూత శర్కరారూపంబు పూపంబు విగళితమాధుర్య నగరి సిగరి
యంబుగోఘస్య ఖిన్నంబు క్షీరాన్నంబు హతశుచి రుచిపాలు నానవాలు
చారుతేకాపు ఒజ్జిపచ్చళ్ళతీరు। పేరుకొన్న యీ తైరునీరుమోరు
లెటుల భుజియించెదరటంచుఁగృపదలిర్ప। ద్రుపద నృపదర్పకుండప్పుడు పచరిఁ

క॥ బుధులయుదా ద్రుపదాధిప। మధుర శరచ్చంద్రికా సమధిగతదీధి
త్యధరీకృత చణమాహిష। దధికలశోదధికిఁ గలశతనుభవులగుటల్.

క॥ వటపిండెయు మామెనమా। రెడుగాయయు నల్లమున్ మిరియప్పుగ్గాయల్
కడుసుండఁగఁ దొక్కుఁదు మా।మిడి కాయయునూరుఁబిండ్లు మెచ్చిరలంతుల్.

క॥ అజ్జనములు లవణైలాం। చజ్జృంభను మిళితజంభ సంధిన్నగహ్వా
త్వజ్జాంభము గుంభిత రం।గజ్జంభము నీరుమజ్జిగం గొనియాడెన్.

క॥ ఉప్పూరఁగాయ వడియం। బప్పడముంబారుఁ గూరలలన్నము ఘృతమున్
బప్పుం బాయసముం బా। లప్పాలున్ దధియుఁ దక్రమానసిరఫెపుల్.

శా॥ ఓరస్పట్టిన యప్పళాలు కడలందొప్పారు నేద్దొప్పలున్
దోరల్ వట్టిన చంద్రఖండములు దొంతుల్గన్న వెన్నప్పముల్

ధారల్గట్టిన పట్టుతేనె వఱదల్ దార్కొన్న క్షీరాన్నముల్
మేరల్వట్టిన గట్టితైరులివిసుమిశ్ర భోక్తృపంక్త్యుక్తముల్.

సీ. ఒకవ్రేలఁజవిచూచి యోరఁద్రోచిన బజ్జి యాఘ్రాణమునఁ జేర్చు నామ్రఫలము
[illegible]ద్దైవనేతసద్దిరిప్పిన దోప్పపైచప్పరింతల పనసతొనలు
[illegible]క్కరఁ బొరలించి చాలించు రసదాళ్ళు కడఁద్రుంచియుంచిన కమ్మవడియ
మీఁదిమీఁగడమాత్రమే గ్రహించిన దధి యంటిపై బెన కలవంటకములు
కొఱికివిడిచిన యార్ద్రాయకొంతనాల్క । నూపివడపైచు జున్నులుమూతిముట్టి
మీటుపర్ణపుటీతక్రమే ఘటిల్లె । భోజనాంతానమత్కుక్షిభాజనములు.

క. చేతులకిడు నూతనకల । శీతలకేతక సుగంధిశీతలజలముల్
భూతలమున దొరుకుట యొ । ల్లీతల సింహాసనస్థహిత సేవనకున్.

క॥ పొంకముగ నతఁడు నృపమౌ । నాంకురులకంకురితఘుమఘుమామోదహిమై
ణాంక మృగీమదపేషిత । కుంకుమ పంకంబు గాజుఁగోరల నొసఁగెన్.

క. ఆగుణమణి యొక్కనికిడు । బాగాలేచాలు బహుళపరిణయములకున్
బాగైన వలువలొకనివి । భోగింపఁగ సీమకేఁడ్లుపూఁడ్లకుఁజాలున్.

శా॥ గవ్యాపార కృపాకృపాణహత రక్షఃకుక్షిదోరంగ రం
గవ్యాపార పరాపరాశర నిరీక్షాహృష్టభాచక్ర చ
క్రవ్యాఘాతమురామురఖ్యమిత రాగస్థాపనాదక్ష ద
క్షవ్యాళక్షతి తార్క్ష్యదేవనుత రక్షాదీక్ష దీక్షానిధీ.

క॥ కస్తూరిరాయకౌస్తుభ । వస్తూరీకృత శరీరపై భవభావ భ
వ్యస్తవనభవన నవనీ । తస్తేయవిధేయ సంతతస్మేరముఖా.

ఉత్సాహము॥ మిత్రజాంబవద్విదర్భమేదినీశ్వరాది స
త్పుత్రికాభుజాగృహీత భోగ్యనాగవల్లికా
చిత్రవర్ణతాళవృంత చేలఖండ చామర
ద్విత్ర పంచషాఖ్యముఖ్య వీక్షణీయలక్షణా.

గద్య॥ ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరసన
గత సరససారస్వతలహరీపరిపాక కాకనూని ప్రబోధబుధకవి సార్వభౌ
పౌత్ర రామలింగ భట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తి నామ
ప్రణీతంబైన పాంచాలీపరిణయంబను మహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వా

పాంచాలీపరిణయము.

పంచమాశ్వాసము.

క॥ శ్రీరమణీమణిధారీ। ధారీధవసుత రథాంగతటభిన్నారీ
నారీశృంఖలపంగు శౌరీహిత గాంగలహరి శ్రీరంగహరీ.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుండిట్లనియె.

గీ॥ ఏగుఁబెండ్లినాఁడె హితబంధుసమ్మతిఁ। బెండ్లికూఁతు మొదటిపెండ్లికొడుకుఁ
గూర్తుఁ మంచు ద్రుపద కుంభినీభర్త దంపతుల కేర్పరించెఁ బడకయిల్లు.

మ॥ తనయత్యంత నిశాంతశేఖరము చెంతం దండ్రిబాల్యంబునన్
దనకర్పించిన దర్పకప్రముఖ చిత్రస్తంభ విభ్రాజి భో
జనశాలాంగణ పాకమజ్జన మహాశయ్యా గుహావ్యూహ నూ
తన కృత్యోతన రాట్సురాతన మణీధామాంతరాళంబునన్.

మ॥ నెలరాటాకుమిటారి చిత్తరువు కన్నెల్ సన్నసున్నంపుఁ ది
న్నెలు జేజే దొరరాతిగోడ కడవన్నెల్ వ్రోవఁ జెంగావి వ
న్నెలు పూఁగైదువు వన్నెరాయ పనిచిన్నెల్ గచ్చుమేల్మచ్చులన్
బెళకం జాలిన కేళిధామమటఁజూపెన్ మామ జామాతకున్.

క॥ మంచి ముహూర్తంబిది నన। పాంచాలిందోడి తెండు పతి కడకని మ
మ్మంచెన్ ద్రుపదక్షితిపతి। యంచుఁ బురోహితులు దేవికయ్యెడఁ దెలుపన్.

క॥ కొప్పువిరిదండ దవిలిన। దుప్పటి వలెవాటుతోడఁ దొయ్యలి కైదం
డొప్పఁ దమతోడ నూఁచుపు। జొప్పలతో నప్పడింతి సొంపుగ వెడలెన్.

। సుదతి యొడ్డాణమే దట్టి చుట్టుగాఁగ। రాలయుంగరముల చాలె తాయెతుగాఁగ
మంచియరగందపొడి మేనిమట్టిగాఁగ। జత్తజభుజాభుజికి జగజెట్టివోలె.
కట్టుకంబమునకుఁ గరివోలె దాదుల। బలిమి నరుగుదెంచి పడకయింటి
కడపదన్ని యవల నడుగింత యిడదాయె। నాతి మొనకు డాయ భీతిగాదె.

ఉ॥ పట్టుతలాడయున్ హాళఁదిపచ్చనునుం బళపెంద్ర గోపపుం
బట్టుకురాడనుం దొగరుబట్టియుఁ దెల్లనిచల్వయుం బనుల్
వెట్టినకట్టుతో బటువుబిళ్లలు దంతపుఁగోళ్ల గ్రచ్చు క్రొం
బట్టెబుగన్న యానృపతి మంచముపై సతులుం బరచ్చెలిన్.
అలకల్గొని భీతత్రపాలలంతికవునుబట్టి సకియలటునిటు దివియన్
నిలుచుండఁ గూరుచుండం। గలకంఠికిఁ బట్టెనొక్కగడియ కడంకన్.

క. ఓరమోమొంది చక్కఁగానుండుమన్న। నమ్రశిరసొందిచూడ్కిలోనానయంది
సరసఁగూర్చుండి బాగాలొసంగి రెండు।మడుపు లీరాదె భర్తతుందుడుకుదీఱ.

ఉ. వీడియమిచ్చినీవు నొకవీడెము గొమ్మని కాంతుఁడింత ప
య్యాడ గరుక్కనంగొఱికి యాకథరంబున నందియిచ్చుచో
వీడకపంటనొక్కి పెదవిన్నునుఁగెంపొదవింప కయ్యయో
వ్రీడకుఁ బాలువడ్డవెడవిల్తుఁడు శాంతుఁడటే తలోదరీ.

ఉ. నీచలమే ఫలించెఁగద నీవఁట నీరమణుండఁటమ్మ కొ
మ్మాచిరసౌఖ్యముల్ గనుఁడుమక్కువ నొక్కటిమీరు వేఱుమే
మే చెలిపోయివచ్చెదము మీకవుఁగిళ్ళ సుఖించువేళలన్
మాచెలువల్ గదాయనుచు మమ్ముఁదలంపుఁడు దంపతుల్ తుదిన్.

క. గారామునఁ బెరిగిన శృం।గారాంబుధిగాని గడుసుగాదొకనాఁడు
న్నేరుపులగానిఁబెట్టెసు। సూరాసుతచూడ సూన సుకుమారసుమీ.

క. కొమ్మలు లేరా బంగరు। బొమ్మసుమీ రాచయిండ్లఁబుట్టుదురా యీ
యమ్మబలెఁ గన్యకార। త్నమ్ములు మీపూర్వజన్మతపమెట్టిదియో.

క. మీభాగ్యంబున దొరికెన్। సౌభాగ్యనిధానమైన జవ్వని పాంచా
లీభామ భవజ్జనక। త్న్యాభరణఫలాప్తి కిదియె కారణముసుమీ.

ఉ. ఓయమృతాంశువంశనిధి యున్నసతుల్ వలెఁగా దొకింతయుం
జేయు టెఱుంగదూడిగము చెప్పిపనుల్ గొనుఁడింక నింతమం
కీయమ నేర్పు నేరముల కెగ్గుగఁజూడకుఁడంచుఁ జేతిలోఁ
జేయిడి యప్పగించి యలచెల్వలు వెల్వడిరిల్లు బల్విడిన్.

ఉ. పట్టఁగనీదు చన్నుఁగవ పాణితలంబిడ నీదు కొప్పుపై
ముట్టఁగనీదు మేను పలుమోపఁగ నీదధరోష్ఠ మాకులం
జుట్టదు చూడ దాడదొక సుద్దియు గుండియు గూడు పట్టి నాఁ
డెట్టుభరించినాఁడొ హృదయేశ్వరుఁ డవ్వలరాహాశాహాళిన్.

ఉ. పైఁటకులాగులాడి కటిపై ఘటియించిన చేవిదల్పులన్
బాటిలి నీవికై పెనఁగి పైఁబడి చేతులతట్టి వేఁతల
న్మీటుగ. నాటఁబట్టు బలిమింగనమిం దగదొట్టి జెట్టి పో
రాటములాయె నాయనకొయారి యెడాటములన్ హుటాహుటిన్.

క. అక్కలభాషిణిఁ గొమ్మని। వక్కలుచేనిచ్చినపుడ వలపేఁడు వడిన్
వక్కలుగఁ గొట్టెబెట్టుగ। నక్కురునంపనుని డెంపమరవింపగదన్.

క. కన్నెకొనగోరఁజీరిచి । సున్నంబిడి మడిచియిచ్చుచుట్టుల వీడెం
బిన్నిదినంబులకన్నన్ । గొన్నిచవుల్ హెచ్చుచూపెఁ గువలయపతికిన్.

క. చక్కెరయొకపరినొకతఱి । నక్కెర యొకసారి తేనె యొకమాటమృతం
బక్కెరవాణి వాతెఱ । నొక్కనతఱిఁ జిక్కెఁబతికి నూఱేసి రుచుల్.

ఉ. సందొకయింతయీని బిగిసందిటఁగ్రుచ్చి ప్రవీణపాణిచే
నంది ముఖాముఖిన్ సఖిసుధాధరముం గబళించి పీల్చి తే
నెం దగఁగ్రోలి కెంపునిచి నిద్దపుగంటి రచించి చీ
ల్చెందుదినజ్జునజ్జుగను జేసి నిజేశుఁడవార్యవాంఛికన్.

ఉ. వాచవి చూచిచూచి సతివాతెఱ చన్గవపట్టిపట్టియున్
మాచతురత్వమింక వెడమాటగుఁగాక యనంగఁబోక కా
లోచితకార్యమెంచక నవోఢగదాయనఁగూడ కెంతయున్
వాచిన వానిరీతి రతి నాఁడు హళాహళిచేసె వానికిన్.

చ. గళరవభేదముల్ గఱపి కౌఁగిటిపట్లు బిగింపనంగుటల్
దెలిపిసుసీత్కృతి ప్రకృతిదిద్ది కళీపెళులింత నేర్పి ని
స్తులనఖరద్విజక్షతము సొంపెసఁగించి యపారపున్ రతుల్
పలుమరు శిక్షచెప్పి పతి ప్రౌఢనుజేసె నవోఢనంగనన్,

చ. అలయిక యింతలేక పతినంటి పెనంగెడుచోట జెట్టియై
వెళుకుదలిర్పఁగా నధరబింబము చించెడు బోటఁజిల్కయై
గళరవభేదముల్ దెలుపు గట్టితనంబునఁ బావురంబునై
కళలఁగలంపనేర్చెఁ గలకంఠిరతిప్రకృతి ప్రవీణయై.

ఉ. కమ్మనియూర్పుగాడ్పు చలకమ్రకుచమ్ముల పూఁతయూతఁగా
నెమ్మొయి ఘర్మముల్ వొలుప నిద్దపుఁజెక్కులతేట నవ్వ లం
సమ్మునజాఱిజాఱు వగసందెడు క్రొవ్వెద క్రొవ్విరుల్ సహా
యమ్ముగ నేదదేర్పఁబతి హాయనియెన్ సతిసల్పఁగా రతిన్.

గీ. నటదురోజంబు నిటలసంఘటితకచము । పర్యటద్వల్లతాటంక పాటవంబు
కటితటీస్రమటత్కాంచికాకలాప । మపరిరతమిచ్చుఁగా సౌఖ్యమపరిమితము

ఉ. చొక్కపుప్రసూనశయ్య రతిసోలియుఁ జాలుఁజుమీయనంగఁబోఁ
డిక్కమలాక్షి నిట్టెరమియించెదనంచుఁ దలంచునాథుఁడా
జక్కవగుబ్బలాడి యరజాఱిన కొప్పుపిసాళిచూపులుం
జక్కెరమోవితోఁ గళలు చల్లెడు మోమెటువంటిదో గదా.

సీ. కసరుచో బలిమికాటనిఁబోవు మోవితో గురుకచాకచి నుగుల్ కురులతోడ
కబళించివిడిచిన గళ్లపాలికతోడఁ బెనఁకువవనివాడు తనువుతోడ
చుంబనక్రియమీఁదు చూచుముంగరతోడఁ జేపట్లమీఁజేతి చీరతోడ
రమ్యముష్టాముష్టి రాలుగాజులతోడఁ బైకొన్నరతితొట్రుపాటుతోడ
నింతకటిమోపి కడమకోకెడమచంకఁ | బెట్టిధమ్మిల్లమొకచేతఁబట్టి [illegible]
కేలఁ గీలించిన పసిండిగిండితోడ | విభునితోఁగూడి పడకయిల్ వెడలె [illegible]

క. వెడలి సతిరతిఁబెనంగిన| బడలిక నిట్టూర్పు తొట్రుపాటును జనుగో
రడి మోవికాటుచిమచిమ| జడిచెమట నటింపఁజూపె సాపానగతుల్.

ఉ. బాణభుజారి భూనటదపారకృపారహితాజిఖిన్నతన్
బ్రాణముకొంతలేక నడతక్కువతోఁ జనుమోఁతతో గళ
ద్వేణిభరంబుతో నపుడు వెన్నెలబైటికివచ్చినన్ జగ
త్ప్రాణము కూర్మికోడలికిఁ బ్రాణముదెచ్చెగతిప్రవీణమై.

ఉ. కూర్చిన మైకదంబములుకొన్నిగరంచితిఁ గాని క్రమ్మఱన్
గూర్పఁగనేరనైతి ననుఁగూడిన గాడ్పుగరంగి వీఁగురా
కూర్చినడెందమున్ దిరుగఁగూర్చెఁగదా రతికన్న చింతనూ
యేర్చినమిన్నవంటి తరలేక్షణమై చెమటల్ నశించుటల్.

క. ఈపగిదిఁ గడమనల్లురు| ద్రౌపదితోఁ గ్రీడఁగనుచుఁ దమసంకేత
వ్యాపారనైపుణక్రమ| మోపాఠవశించిరొక్కయేఁడవ్వేటన్.

గీ. తరికి వానలుగురిసె భూతలమువండెఁ| బరచమూజారచోరాగ్ని భయము [illegible]
ధర్మమెంతయు నాల్గుపాదముల నడిచె| ధర్మరాణ్ముఖ్యులవ్వేటఁ దనరు [illegible]

శా. ఈలీలంతయుఁ జారులెంతయుఁ గరంబేపారఁగాఁ జెప్పినన్
జేతోమోదము దక్కి యక్కురుకులశ్రేష్ఠుండు దుర్యోధనుం
డైతేనేమి పృథాతనూభవ వివాహాదుల్ విన స్వచ్ఛనా
జ్ఞాతిశ్చేవనలేనకిమ్మనుచుఁ జిన్నంబోయి యున్నంతటన్.

సీ. కౌంతేయులజయించుకెంతనియనెఁ గర్ణుఁడనుచితంబనియాడె నాఁటి [illegible]
డిదియేటిమాటనియెను దుస్ససేనుండు పట్టితెత్తమటంచుఁ బలికె [illegible]
యర్ధరాజ్యమొసంగుఁడనియెను విదురుండు కార్యమూననియె గంగాతనూజు
డర్జునుగెల్వరాదనియెఁ ద్రోణాచార్యుఁడుబడు నైయుఁగుదురనియె [illegible] దు
ద్రుపదుఁ బరిమార్తమనియెను ద్రోణసుతుఁడు
సొమ్ముదినఁబ్రాప్తులనఁజూచ్చె సోమదత్తుఁ

డవును విదురునిఁబంపి పాండవులనిటకు
సరగఁ బిలిపింపుఁడని పల్కె సంజయుండు.

క. దుర్యోధనుఁడపుడిట్లను । దుర్యోచనలింతయేల దుష్టాత్మకులన్
గార్యముగాదిటఁ జేర్చుట । పర్యాదుల్ సాదు లెట్లు మఱిదాయాదుల్.

క. దాయాబోయాయనఁగా । మాయాపాయోద్ధతులు కుమార్గులు హితమే
ధ్యాయుక్తులబలెనుందురు । దాయాదులు వేళవచ్చుదాఁక సహిష్ణుల్.

క. కుడిచినయింటికి రెండె । వ్వడు దలఁతురనంగవలదు భూతలమెఱుఁగున్
గుడినుండియె గుడిత్రాళ్ళె । క్కుడు గాఁగోయుట సగోత్రగుణములు సుమ్మీ.

క. ఏయెడమది నెరపరికం । బైయుండినఁ గార్యమొప్పదమరించుటకున్
డాయుచు రోయుచుఁజేసిన । నాయంబగు సఖ్యభోజనంబులు ధాత్రిన్.

క. దాయాదులు మాయాసము । దాయాదులు వచనమధురతామిష సకలా
దాయాదులు కలహామం । దాయాదులు ధరణి యెఱుఁగ దాయాదుడుకుల్.

గీ. అయిన నేమాయె నేమాయనైన నేమి । యంతలేదంద్రు గాకొక్కచెంతనంచు
విదురుఁ దోడ్తెంచురమ్మన్న వేగనతఁడు । ద్రుపదపురిఁ జేరి పాండుపుత్రులను గాంచి.

మ. ధృతరాష్ట్రుండు సుయోధనుండు మిముఁ దోడ్తెమ్మంచు మమ్మంపిరే
గతిఁ బాంచాలునియింట బాములఁ బడన్ గర్తవ్యమా నేఁడు మీ
పితృరాజ్యంబు సగంబు గొమ్మని సమర్పించంగ నూహించిరీ
రతివేగంబున రండటంచు విదురుండాడన్ మహోత్సాహులై.

ఉ. పెట్టెలు పెట్టుఁడి క్కరటిబృందము మీఁదను బట్టుటెక్కముల్
గట్టుఁడు యోధయూధముఁ గున్ జగము సైయి దేర్పరింపుఁ డా
రట్టతురంగ ఘట్టముల రాజుల కెల్లను బల్లకట్టుఁడి
పట్టణమందె రాణువకు బత్తెము వేయుఁడటంచుఁ బల్కుచున్.

ఉ. పైనము లైరి పాండునరపాలతనూజులు యజ్ఞసేన భూ
జానియనుజ్ఞ నశ్వములు సాఁగె రథప్రకరంబు వెళ్ళె మ
స్తేనుఁగుతండముల్ గదలె నేగెభటచ్ఛట బోనపుట్టికల్
మైనపుఁజీర పెట్టియలు మంకెన గిత్తలు గాంచె నెన్నడల్.

గీ. పదుచు నంపుమన్న పలుకు చేఁజెవి గ్రాఁగె । గుండె పగిలె దిగులు నిండె మిగులఁ
గలఁగె డెందమేఱు గాఁబాఱె కన్నీరు । కన్నతల్లి నెనరుగాన నయ్యె.

గీ. ఇల్లటంపుమాట కేపాటివాఁడైన । లేఁత రాచబిడ్డ లేకపోయె
రాజయోస్వయంవరంబేల చాటించె । వెలఁది పెండ్లికేమి వేగిరంబు.

ఉ. ఎక్కడఁబుట్టె నిక్కలికి యెవ్వరుచన్నిడి రెత్తిపెంచఁగా
నెక్కడమక్కువం బెరిగె యెవ్వరిపాల్ తుదిచేరెఁ జెంతగా
దక్కటదూరదేశమున కంపకమాయని కన్నతండ్రి తా
నుక్కఁదలంచినం గడుపుచుమ్మలుచుట్టెడి నేమిసేయుదున్.

శా. ఆఁడుంగాన్పునుగంటకన్న సతిగొడ్రాలౌటయేమేలు నూ
ఱేఁడుల్పెంచినఁ గూఁతురేమి సతమా యీవియ్యముల్ కోడలిన్
గాఁడంబల్కినఁ దాఁకిగావలసెఁగా కాఁగాని లెట్లాడికల్
నేఁడీతండ్రియుఁ దల్లివంగడముగానీ పంచుకోనాయెఁగా.

సీ. పాంచాలిపాంచాలి పరిణయేచ్ఛలనున్న లంచానఁ దలఁగడిగించ నెవ్వ
రెవ్వరాఁకొన్నచో నింటియక్కల నొక్కకొలికికిఁ దేఁదాళుకొనెదువారు
తెల్లవాఱకమున్నె పల్లెరంబిడి ముఖక్షాళనాదరసూక్తి సలుపనెవ్వ
రెవ్వరు ప్రాల్మాలి పవ్వళించిన లేపి కన్నులుదుడిచి యాఁకటికెనరయు
రచ్చసేయంగవచ్చునో యిచ్చవచ్చు। నుత్సవముఁ జూడఁగూడునో యొకరికొకటి
యొసఁగఁబోసఁగునో మీనుకరాదో పరులకుఁ। బుట్టినిల్వాలె నత్తయిల్లెట్టులగును.

ఉ. కాంతులు ధర్మరాణ్ముఖులుగా బలుగా మిడిగాని యత్తగా
కుంతియు నాఁటినాఁటి కిదిగో పిలిపించెదనంటినా యయో
యింతలనంతలం బరులయిండులకన్యలధన్యలన్ జన
న్యంతిక సంచరంతికల నమ్మలఁ జూచి భరింపశక్యమే.

వ. అని వితర్కించి యక్కించి దవలగ్ననవలోకించి మిగుల వగలఁదగులుట గ
దిగులుపడవలదని వలుదక్రొవ్వెదదువ్వి యవ్వికచనయనచకచకలు చేర్చుచేర్చు
క్కఁజక్కంజెక్కి చెక్కిటికన్నీటిచా లింతికొనగోరఁ బాఱమీటి మీఁ
గాదని తొంటిదిగెంటించి తాఁ బెట్టిన గట్టి ముక్కరపట్టి కింబెట్టి కట్టాణి వ
యంపుఁ గుత్తికంటు చేనంటి చూచి చూచుకంబుల పోఁటునంబాటిల్లు గ
పంక నిచయాంక కుచయాయిశిథిలాంబరంబు సవరగా సవరించి ఁ
నివిరి యరవిరిచఁదంపుటుదిరి యందంపు సంపంగి విరితండంపుదండ
లాకపూఁటనె వదులయ్యెనని త్రిప్పి త్రిప్పి యరసి కరశాఖాంగుళీయక
ణులం బోఁడిమిచేసి పాణితలరేఖ లీక్షించి కన్నుల నొత్తుకొని :
పాక్కిలి ముద్దుగొని మిక్కిలి సద్దుగనిన సిద్దంపు మొలనూలి చిఱు
చిక్కుదీర్చి చెంగావి చేలనెరుక మీఁగాళ్లంగూర్చి పట్టిమట్టియలు
నార్చు కోరికలత్తుక చిత్తంబుఝల్లనింపఁ దనూవల్లి కౌఁగిటనల్లియల్లిబిల్లి

యీ మతల్లికిఁ దల్లియిట్లనియె.

మ. ఎదవోఁ జూచెదవో సుదంతికిఁ బోలంతిష్టాంతి యొప్పించుఁ జే
ప్పుడు వే నీ చదువేలయెంచవు చవుల్ పుట్టింప నీపుట్టిని
ల్లిదెరేఁపే పిలిపించెదం జెదరనీకేలమ్మ మేమున్న యీ
పదివేలేండ్లకు నేమిటంగడమరా పర్వేందు బింబాననా.

శా. నీపైంతీఁడయె తంద్రికన్నకటులన్ నీమీఁదిదే దృష్టినా
కాపంచానుబు నీవెనుమ్ము గొలువంకల్ పెంపుడుం జిల్కలున్
నీపల్కుల్ ప్రకటింపఁగా మఱవు గందే మాదృశుల్ రేపె యీ
దీపావళ్యభిధోత్సవంబునకె తోడ్తేఁబంచెదం దొయ్యలీ.

ఉ. చిత్తమెఱింగి భర్తలకు సేవలుసేయుట ధర్మమమ్మ లో
కోత్తర యత్తగారి కెదురుత్తరమెత్తకుమమ్మ యమ్మరో
యెత్తకు వంచినట్టి తలయియ్యమ తొయ్యలులందు నంతయ
త్యుత్తమరాలు మేలనఁగనుండుట భూషణమమ్మ కోమలీ.

క. కలవారిపడుచుననుచున్ | దెలిపెదు నూనడకచేత దీనులఁ జతురీ
పులు గొంచెమిడినఁ బదివేల్ | ఫలియించె నటంచు గానిపదరెదు సుమ్మీ.

క. వింటేయని తనయన్ వా | ల్గంటిం బంపుటకుఁ దల్లి కడు వెలవెలనై
యుంటకు డగ్గుత్తికతోఁ | గంటం దడిపెట్టిరింటఁగల కలకంఠుల్.

ఉ. సోదరిమాఱు నీకలత లోదరి నీదరిదాపె యీపెకున్
జూదరిగాదు సాదు ననుఁ జూచిన యట్లనె చూడుపోఁడి యీ
దాదికొమార్తె యీయమ నదల్పకుమీయని యాడిగానకున్
హైదలిపిండు నిచ్చె నటఁ బంపుటకున్ జనయిత్రి పుత్రికిన్.

క. ఆవేళఁ బురము పాండుమ | హీవల్లభ సుతులు వెడలి రేవురు శంఖా
రావములు నిగుడ రింఖా | వ్యావల్గద్వాహ మోహనా రోహణులై.

గీ. అరుగుదెంచిన వృత్తాంత మాంబికేయుఁ | డెఱిఁగి దుశ్శాసనాదుల నెదురుపంప
వాహనవ్యూహ సకలసన్నాహమహిమఁ | గరిపురికివచ్చి రక్కుంతికన్నసుతులు.

సీ. హీనవృత్తికిఁ జిత్తమింత యొగ్గఁడుగాని సత్యసంధత హరిశ్చంద్రుఁడితఁడు
హాలాహరణహేల నావహిల్లఁడుగాని బాహాపటిమ బలభద్రుఁడితఁడు
మత్తారిహతికి సామగ్రిగోరఁడుగాని వింటినేర్పునకు ముక్కంటియితఁడు
బడబోదరంబునఁబడి వెళ్లఁడనికాని వాజినెక్కుటకు రేవంతుఁడితఁడు
పాలుముచ్చిలుటకుఁ జాలుపడఁడుగాని | ధేనుసంరక్షణకు వాసుదేవుఁడితఁడు

బళిరయని వీథిఁజనుదెంచు పాండవేయ। పంచకముఁగాంచి రప్పుడప్పౌరులెల్ల.

శా. పాంచాలీచలదృక్ప్రభావ భయభ్రాంతిన్ నిలన్ లేక మి
న్నంచుల్ ప్రాఁకెడుచేడ్పఁ జాపలతనేయంబాడియేయున్నరుం
డంచుం దక్కనబేడసల్ గవిసెనా నప్పార్థుపైఁ బౌర భా
మాంచద్పంచలలోచనాంచల నికాయంబంత వ్రాలెన్ వడిన్.

క. అందఱిపైఁజేతెడు పాడ। వందిన తుందిలునమందయానను నభస్వ
న్నందన మణిఁగనియందఱి। కిందగుటఁగికొక్కినన్నగిరిపురివారల్.

క. చక్కనివాఁడఁట తెజీ। నెక్కుటకున్ సవతులేద టేకామినియున్
జొక్కనిదొక్కతె లేదఁట। యక్కరొకనుఁగొంద మాదయాకులునకులున్.

క. మదిరాక్షికి నేగురుమగ। లదిరా మదిరాగమ్మెపకని వదరెదవే
పదుగురు పదియేగురుగా। రిది యొకయాశ్చర్యచర్యయే కామినికిన్.

మ. మెలఁతా కోవెలకుంట నాఁడుమొకకొమ్మెదిద్దని ప్రొద్దు వ
ర్తిలెఁగా రెండవకొమ్ముదిద్దుటకుఁ బ్రొద్దే చాలదొక్కంతవా
డల పిల్లల్ నగికొంచుఁజప్పటలు గొట్టంగట్టుకొంగూడఁగాఁ
దలవీడం బరువెత్త నిత్తెఱవ వింతల్ చూడరాలేవుగా.

చ. పసపులుపూయనిమ్ము తెలిపావడపై నునుఁగావిగట్ట ని
మ్మసమ కటీతటీ వటి సమంచితమేఖలయుంచనిమ్ము నె
న్నొసట లసన్మణీఘృణిపినూత్నలలంతిక వెట్టనిమ్ము వె
క్కసపుఁ బిసాళులిమ్మెఱుఁగుఁగమ్మలు చాలవె ముద్దుగుమ్మకున్.

సీ. గౌరాంగి కాచంద్రకావిచామనచాయ చామకే చక్కన చపలనయన
గొప్పాపె కాగట్టి కురుమట్టపుమిటారి కేకాకకీల్జడ కిసలయోష్ఠి
యలఁతిచన్నులదానికా హారవల్లరు లున్నత స్తని కెపోసన్నుతాంగి
బక్కామె కాలేఁత పాటీరపుంబూఁతలావైన లలన కెలసదపాంగ
వారికొకపక్షమునఁ గలివన్నెకోక। కొప్పుగుండుల పేరుబాగొప్పరవికె
చెప్పఁజొప్పగునంచుఁ గైసేసిడాసి। సకులు నకులాదులనుఁజూడ సాగిరచట.

క. చనుదెంచియాంబికేయున। కును గాంధారికిని మ్రొక్కి కుంజరపురిలో
ధనధాన్యవస్తునిస్తుల। ఘనతవసించిరి కుమారకంఠీరవులై.

. తనతనయవర్గమున క।న్నను ననువుగఁ బాండునందన గ్రామణులన్
ఘనఘృణులన్ దినమణులన్। ధనమణులన్ బెద్దతండ్రి దనిపెన్ మనిపెన్.
హస్తిపురములోననై దేఁడులున్నంత। నంత కాత్మజునకు నాంబికేయుఁ

డర్థరాజ్యమిచ్చి యభిషిక్తుఁ గావించె। సకలబంధుసంఘసమ్మతముగ.

క. అభిషిక్తుఁ జేసి యుభయపుర। విభుఁ డింద్రప్రస్థమనెడు వీడిచ్చినఁ బాం
డుభవుండు భీమసేన। ప్రభృతులతో భూమి యేలెఁ బ్రాభవలీలన్.

సీ. గండెడు నేలైనఁ బంటకబ్బని చేను పింపిళ్ళగూయని గుంపుపైరు
నేనపాతరకొల్చు లేనిహాళిక హాళి బానెడు పాలీని పాఁడియావు
పాడిచితే నెక్కుడఁ బ్రాడ్వాయెనని పెద్ద జేజేయిడని ద్విజరాజరాజి
వింతకు బేరుఁ దై విజ్జువీఁగని బేరి పుట్టుభోగులుగాని భూభుజులును
బన్నిదమునకుఁ గాన మెప్పట్టునందు। ధరణితరుణి శిరోమణి దారకరణి
తరణిశరణిభవద్ధామ ధర్మరాట్ప్రసన్నభుజపీఠిఁ గాపురంబున్నకతన.

ఉ. తమ్ముఁడు దోర్బలాఢ్యుఁడఁట తమ్ముని తమ్ముఁడు గార్ముకంబుచే
నిమ్మహి వార్తకెక్కెనఁట యిద్దఱు తక్కినతమ్ములాజిలో
దుమ్ములు రేఁచు శూరులఁట దుర్మదవైరుల ధర్మకర్మఠుం
డమ్మరొ ధర్మరాజుఁ గొనియాడఁగఁ జెల్లదె యెల్లదేశముల్.

క. ఆపదలుగదలు రాజ్యము। చేపడు జయమబ్బు సిరులు చేరున్ బహుక
న్యాపాణిగ్రహమలవడు। నీ పాంచాలీపరిణయమించుక విన్నన్.

క. అని వైశంపాయనముని। వినిపించిన విని వినీతవిమలాత్మకుఁడా
జనమేజయ జగతీవిభుఁ। డనురాగసుధాబ్ధి నోలలాడుచునుండెన్.

మ. భ్రుకుటీమాత్రకుటీ విలంఘున గళద్బ్భదేవతాదీనతా
ముకుటీరాజతటీ పటిష్ఠరుచినిర్ముక్తాపరాశాతనూ
ప్రకటీభూత కటీరహాటక పటీపర్యంక హస్తాంబుజా
సుకటీరత్నఘటీ కుచామణితటీతుణ్ణాలయప్రాంగణా.

క. శితకరపుష్కరిణీ వీక। సితసరసీరుహమరందసేవాహావా
గతచరితదురిత విరహిత। హితమారుత శీతసురభి మృదుపర్యంకా.

మాలిని. దితిసుతనుతకోటీ దేవపూజార్హపేటీ। కృతనటనవధూటీ కీర్తితాగా
శతమఖముఖజూటీ సంచరత్పాదధాటీ। హతనతదురితాటీకాతి కార్పణ్య

గద్య. ఇది శ్రీమద్రామభద్ర భజనముద్ర కవిపట్టభద్ర కాద్రవేయాధిప వరస
సరససారస్వతలహరీపరిపాక కాకమాని ప్రబోధబుధకవి సార్వభౌమపె
లింగభట్టపుత్ర కౌండిన్యగోత్ర భాగధేయమూర్తినామధేయ ప్రణీతంబైన పా
పరిణయంబను మహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాస

విభాగ సంఖ్య ....